## చెట్టుకు ఉరివేసుకొని యువకుడి ఆత్మహత్య

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** జీవితంపై విరక్తి చెంది ఓయువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ సీఐ అశోక్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌కు చెందిన సైనోజీ ముకేశ్‌కుమార్ (23) ఘట్‌కేసర్ బాలాజీనగర్ సమీపంలోని చిన్నచెరువు కట్ట వద్ద మంగళవారం రాత్రి ఓచెట్టుకు తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ముకేశ్‌కుమార్ గత జనవరిలో తుర్కపల్లికి చెందిన దుర్గాప్రసాద్‌లక్ష్మిని ప్రేమవివాహం చేసుకొని ఘట్‌కేసర్ బాలాజీనగర్ గీతామందిర్ వద్ద నివాసం ఉంటున్నారు. మృతుడు ఎస్‌బిఐలో ప్రైవేటు ఉద్యోగం చేసుకున్నాడని, ప్రేమ వివాహమే అతని ఆత్మహత్యకు కారణంగా తెలుస్తోందని తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టమ్ అనంతరం శవాన్ని కుటుంబసభ్యులకు అప్పగించి కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డి పేర్కొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## మినీస్టేడియం పనులను త్వరగా పూర్తి చేయాలి: ఎంపి రంజీత్‌రెడ్డి

**చేవెళ్ల, ఏప్రిల్ 19, ప్రభాతవార్త**

మినీ స్టేడియం పనులన త్వరగా పూర్తి చేయాలని చేవెళ్ల ఎంపి రంజీత్‌రెడ్డి సంబంధిత అధికారులను అదేశించారు. చేవెళ్ల మండల కేంద్రంలో సోంత నిధులతో నిర్మిస్తున్న మినిస్టేడియం పనులను బుదవారం పరిశీంచారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎంపి రంజీత్‌రెడ్డి మాట్లాడుతూ స్దానిక యువత స్టేడియం లేక ఇబ్బందులు పడుతున్నారని, కాలనీ వాసులు స్దానిక యువత కోరిక మెరకు మిని స్టేడియం నిర్మాణానికి చర్యలు తీసుకున్నామ న్నారు.త్వరగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.



చేవెళ్ల మినిస్టేడియం పనులను పరిశీలిస్తున్న ఎంపి రంజీత్‌రెడ్డి

# దేశానికి ఓ రోల్ మోడల్ తెలంగాణ పోలీస్

**-ఆదర్శం వైపు అడుగులు వేస్తున్న సిఎం కెసిఆర్**
**-సమాజాభివృద్ధిలో నాట్కో సేవలు ప్రశంసనీయం**
**-నందిగామ పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవంలో హోం మంత్రి**



నందిగామలో పోలీస్ స్టేషన్‌ను ప్రారంభిస్తున్న హోం మంత్రి మహమూద్ అలీ

**నందిగామ ఏప్రిల్19,ప్రభాతవార్త :**

బంగారు తెలంగాణ సాధనే లక్ష్యంగా అభివృద్ధి వైపు పరుగులు పెడుతున్న తరుణంలో సిఎం కెసిఆర్ శాంతి భద్రతలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిచారని,ఇదే తరహాలో నంబర్‌వన్ పోలీస్ వ్యవస్థ తెలంగాణ కావడం గర్వకారణమని,రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు.బుధవారం నందిగామ మండల కేంద్రంలో పాత జాతీయ రహదారి పక్కన నాట్కో సహకారంతో అత్యాధునిక వసతులతో ఆధునిక టెక్నాలజీతో నిర్మించిన నందిగామ పోలీస్ స్టేషన్‌ను హోం మంత్రి మహమూద్ ఆలీ ఎంపి మన్నె శ్రీనివాస్ రెడ్డి,డిజిపి అంజనీ కుమార్,కమిషనర్ ఆఫ్ పోలిస్ స్టీఫెన్ రవింద్ర ,ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్,నాట్కో డైరెక్టర్ రాజీవ్ ననపనేనిలతో కలిసి ప్రారంభోత్సవం చేశారు.అనంతరం శంషాబాద్ డిసిపి నారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు..దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా తెలంగాణ రాష్ట్రం అవిర్భావించిన అనంతరం పోలీస్ శాఖను అంచెలంచలుగా ఆధునికరిస్తూ సాంకేతిక పరిజ్ఞానంతో అత్యాధునిక టెక్నాలజీతో నెరాల నివారణకై పోలీసు వ్యవస్థ పకడ్బందీగా పని చేస్తున్నారని కితాబిచ్చారు.రాష్ట్ర డిజిపి అంజనీ కుమార్ పర్యవేక్షణలో లా అండ్ ఆర్డర్,శాంతి భద్రతల పరిరక్షణ ముఖ్యభూమిక పోషించడం అభినందనీయమన్నారు.తెలంగాణల్లో శాంతి యుత వాతావరణం ఉండడం తోనే అంతర్జాతీయ పెట్టుబడులకు తెలంగాణ స్వర్గధామైందన్నారు. సమాజాభివృద్ధిలో నాట్కో సహకారం ప్రశంసించదగినదన్నారు. సమసమాజ నిర్మాణంలో పోలిసుల పాత్ర అమోఘమని ఎంపి మన్నె శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్‌లు అన్నారు.మా ప్రాంతంలో భూముల విలువలు పెరగడంతో,భూ కబ్జాదారుల కళ్లు షాద్‌నగర్ పరిసర ప్రాంతాలపై పడిందని ,మాప్రాంతాన్ని రక్షించి న్యాయం చేయాలని హోం మంత్రి,డిజిపి ముందు గోడు వినిపించారు.పోలీస్ స్టేషన్ ప్రారంభానికి ముందు రాష్ట్ర హోం మంత్రికి పోలీస్ కవాతుతో ఘన స్వాగతం పలికారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ప్రారంభోత్సవాలకు శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో జడ్పిచైర్‌పర్సన్ అనితారెడ్డి, జడ్పి వైస్ చైర్మన్ ఈట గణేష్,ఎంపిపి ప్రియాకం,మాజీ ఎంపిపి ఎం.శివశంకర్ గౌడ్,షాద్‌నగర్ ఎసిపి కుషాల్కర్,ఇన్స్‌పెక్టర్ చిర్ర రామయ్య,నాట్కో హెచ్ ఆర్ మేనేజర్ సత్యనారాయణ,సాంబశివరావు,సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి,ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ,చంద్రాపాల్ రెడ్డి,దేపల్లే కుమార్ గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పద్మారెడ్డి,చెగూరు,నందిగామ సింగిల్ విండో చైర్మన్లు జి.అశోక్ ,రాజ్‌గోపాల్,మాజీ చైర్మన్ విఠల్,నారాయణ రెడ్డి,సర్పంచ్‌లు జెట్ట కుమార్,జెట్టావత్ రాజునాయక్,స్వామి,గోవింద్ అశోక్,చంద్రారెడ్డి,మేకగూడ ఎంపిటిసి రమావత్ రాజు నాయక్ ,నాయకులు రాజ్యలక్ష్మి ,ఎమ్మె సత్యనారాయణ,బి.దేవేందర్ గౌడ్,బుయ్యనీ వీరేందర్ గౌడ్,పెంటనోళ్ల యాదగిరి,లింగం నాయక్,సలా యాదయ్య, అరటి మల్లేష్,షాబాద్ మల్లేష్ యాదవ్,కేశంపేట ఎస్సై ధనుంజయ్, షాద్‌నగర్ క్రై బ్యాచ్ ఎస్సై వెంకటేశ్వర్లు,ఎఎస్ఐ గోపాల్,పోలిస్ సిబ్బంది,గోపాల్,విజయ్ కుమార్,ప్రేంకుమార్ రెడ్డి,విద్యాకమిటీ చైర్మన్ జంగారి రాములు,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ అధికారులతో క్రైమ్ మీటింగ్

**-పిఈఐఆర్ వెబ్ సైట్‌పైన ప్రజలలో అవగాహన కల్పించాలి : ఎస్పీ**



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఎస్పీ కోటిరెడ్డి ఏర్పాట చేశారు.కార్యక్రమంలో ఎస్పీ మొదటగా జిల్లా నందు నమోదు అయిన మరియు పాత కేసుల యొక్క వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ....ఎలాంటి ఫైల్‌లు పెండింగ్‌లో ఉంచవద్దు, ఎప్పటికప్పుడే అప్‌డెట్ చేసుకోవాలని ఆన్‌లైన్ లో కూడా ఎలాంటి ఫైల్ పెండింగ్‌లో లేకుండా చూడాలని సూచించారు.ప్రతి పోలీస్ అధికారి ఫంక్షనల్ వెర్టికల్‌లపైన ప్రత్యేక దృష్టి కేటాయించాలని యూఐ కేసులు,ఎన్‌బిడబ్లుఎస్,పాత పెండింగ్ కేసులు,పిఓఎస్‌ఓ కేసులు,ఎస్సీ,ఎస్టీ కేసులు,ఎన్‌డిపిఎస్ యాక్ట్ కేసులపైన ప్రత్యేక దృష్టి పెట్టాలని కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్‌తో పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయంలో ఉండి కేసులలో కన్విక్షన్ శాతాన్ని పెంచాలని జిల్లా ఎస్పీ తెలిపారు.పోలీస్ అధికారులు ప్రతి శనివారం పోలీస్ స్టేషన్ సిబ్బందితో సమావేశాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకొని అందరూ పోలీస్ సిబ్బందితో పోలీస్ అధికారులు మాట్లాడాలి పోలీస్ అధికారులందరూ రోడ్డు యాక్సిడెంట్‌లు,ఆత్మహత్యలు జరుగుటకు కారణాలు తెలుసుకొని వాటిని తగ్గించాలని ప్రజలలో సిసిటివిలపైన అవగాహన కల్పించాలని,జిల్లాలో వాహనాలకు దొంగ నెంబర్ ప్లేట్‌లు పెట్టుకున్న వాహనాలపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని నూతనంగా మొదలైన సిఈఐఆర్ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని మొబైల్ పడిపోయిన చోరి జరిగిన ప్రతి ఒక్కరు ఈ వెబ్‌సైట్‌లో తమ వివరాలు తెలిపే విధంగా అవగాహన పెంచాలని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మురలీధర్,తాండూర్,పరిగి ,వికారాబాద్,డిఎస్పీ,జిల్లా ఇన్స్‌పెక్టర్‌లు,సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌లు ,పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ అధికారులు అందరూ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**సైబర్ నేరాలపైన శిక్షణ :**

సమీక్ష సమావేశం అనంతరం జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులకు నిపుణులతో సైబర్ క్రైమ్ పైన ఓరియంటేషన్ మీటింగ్‌ను ఏర్పాటు చేయడం జరిగింది.కార్యక్రమంలో సైబర్ క్రైమ్ జరిగే రకాలు,వాటి నుండి ముందస్తూ తీసుకోవాల్సిన జాగ్రత్తలు,మొదలగు విషయాలపైన పోలీస్ అధికారులకు శిక్షణ ఇవ్వడం జరిగింది.

## జిల్లాలోని నియోజకవర్గాల వారీగా అభివృద్ధి నివేదికలు సిద్ధం చేయాలి

**-మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్**




మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్,పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, డిఆర్‌ఓ లింగ్యానాయక్, సిపిఓ మోహన్‌రావు, వివిద శాఖల అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల పురోగతిపై జిల్లాలోని నియోజకవర్గాల వారీగ ప్రగతి నివేధికలు రూపొందించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ సూచించారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, డిఆర్‌ఓ లింగ్యానాయక్, సిపిఓ మోహన్‌రావు జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో ప్రగతి నివేధికల తయారుపై సమీక్షా సమావేశంను కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగ మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ మాట్లాడుతూ 2014-2015నుంచి 2022-2023వరకు ఆయా ఆర్థిక సంవత్సరాల్లో మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రగతి నివేధికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అప్పట్లో జరిగిన పనులకు, ప్రస్తుతం జరిగిన పనులకు సంబంధిత శాఖల అధికారులు అభివృద్ధి పనుల ఫోటోలతో కూడిన నివేధికలో మేడ్చల్ నియోజకవర్గంకు సంబంధించి ఈ నెల 25వ తేదీలోగా పూర్తి స్థాయిలో నివేధిక రూపొందించి సమర్పించాలని అన్నారు. జిల్లాలో ఆయా సంక్షేమ శాఖలు 2014నుంచి 2022వరకు వారు చేపట్టిన పనులకు సంబంధించిన పూర్తి వివరాలతో సిద్దంగ ఉండాలని, నిర్ణీత గడువులోగా అన్ని ప్రగతి నివేదికలను సిపిఓ కార్యాలయంలో అందించాలని కలెక్టర్ సూచించారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని ఐదు నియోజకవర్గాలు ఉన్నట్లు, అందులో మేడ్చల్ నియోజకవర్గంకు సంబంధించి ఈ నెల 25వ తేదీలోగా, మిగతా నాలుగు నియోజకవర్గాలకు సంబంధించిన అభివృద్ధి, ప్రగతి నివేధికలను ఈ నెల 30వ తేదీలోగా సమర్పించాలని అధికారులను కలెక్టర్ అమోయ్‌కుమార్ ఆదేశించారు. ఈ విషయంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను, అప్పట్లో చేపట్టిన వాటిని ప్రస్తుతం ఉన్న వాటికి సంబంధించి స్పష్టమైన వివరాలు, అభివృద్ధి, పురోగతి సంబంధిత ఫోటోలతో కూడిన ప్రదేశాలు, ప్రాజెక్టులు పూర్తి వివరాలతో నివేధికలు రూపొందించాలన్నారు. జిల్లా అభివృద్ధి కోసం అధికారులు నిబద్దతతో పనిచేయాలని సమిష్టి కృషితో జిల్లాను అన్ని రంగాలలో ముందుండే విధంగ కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో వారితో పాటు జిల్లా స్థాయి వివిధ శాఖల అధికారులు, పోలీస్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు : మంత్రి మల్లారెడ్డి

**కీసర,ఏప్రిల్19,ప్రభాతవార్తః**

ఉద్యమకారులకు,కష్టపడిన ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ పార్టీ తగిన గుర్తింపునిస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు.బుదవారం మండలంలోని చీర్యాల గ్రామంలోని ఎంఎల్ఎన్ కన్వేషన్ హల్‌లో మండల బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం సభ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అధినాయకత్వంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం ఉందన్నారు.సంక్షేమ సాధించిన నాటి నుండి అన్న రంగాల్లో పురోగతి సాధించి ఆదర్శవంతమైన రాష్ట్రంగా తెలంగాణ రూపుదిద్దుకుందన్నారు.కేవలం మతాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయడమే బిజేపి పనిగా పెట్టుకుందన్నారు.తెలంగాణలో అమలు చేసి పధకాలు దేశంలో ఎక్కడా లేవని,దమ్ముంటే బిజేపి పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ పధకాలు అమలు చేసి చూపించాలన్నారు.రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోసం చేసిన మోడీ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో బుద్ధి చెప్పాలన్నారు.ప్రజల్లో ఆదరణ చూసి ఓర్వలేక ఈడి,ఐటీ దాడులు చేస్తూ బీఆర్ఎస్ నేతలను ఇబ్బందులు పెట్టడమే లక్ష్యంగా కేంద్రం వ్యవహరిస్తోందని అన్నారు.తెలంగాణ మోడల్ చర్చ దేశ వ్యాప్తంగా జరుగుతుందని అన్నారు.దేశ వ్యాప్తంగా రాబోయే రోజుల్లో పార్లమెంట్ సీట్లలో పోటీ చేసి గులాబీ జెండా ఎగురవేస్తామని అన్నారు.నియోజకవర్గంలో రాబోయే రోజుల్లో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించడం జరుగుతుందని అందుకు కార్యకర్తలు సంసిద్ధంగా ఉండాలని సూచించారు.విపక్షాల దుష్ప్రచారానిన తిప్పికొట్టే విదంగా బీఆర్ఎస్ కార్యకర్తలు పని చేయాలన్నారు.ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అందించే విదంగా ముందుకు సాగాలన్నారు.సీఎం కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళితబంధు పథకం అర్హులైన వారికి అందించే విదంగా పనిచేయాలని సూచించారు.గడిచిన ఏళ్లలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేయాలన్నారు.అభివృద్ధి సంక్షేమంలో దూసుకుబోతున్న మేడ్చల్ నియోజకవర్గంలో మూడోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పి చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి,మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి రాజశేఖర్‌రెడ్డి,జడ్పి వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్,ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ,మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి,సర్పంచ్‌లు ఆకిటి మహేందర్‌రెడ్డి,నాయకపు మాధురి,కౌకుట్ల గోపాల్‌రెడ్డి,తుంగ ధర్మేందర్,పిడిశెట్టి పెంటయ్య,పుట్ట రాజు ముదిరాజు,మోర విమల నాగరాజు,గరుగుల ఆండాలు మల్లేష్, ఎంపిటిసిలు నారాయణశర్మ,పండుగ కవిత శశికాంత్,జూపల్లి వెంకటేష్,కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



చీర్యాల ఎంఎల్ఎన్ కన్వేషన్ హల్‌లో ఆత్మీయ సమ్మేళన సభలో మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి చామకూర మల్లారెడ్డి

# పొలాలకు వెళ్లే నక్షబాటలకు ఫార్మేషన్ రోడ్లు నిర్మించాలి

**- జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి**

**పూడూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :**

గ్రామీణ ప్రాంతాల్లోని పొలాలకు వెళ్లే నక్షబాటలను గుర్తించి ఎన్ఆర్ఈజీఎస్ క్రింద ఫార్మేషన్‌రోడ్లు నిర్మించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం పూడూరు మండలం పరిధిలోని తిర్మలాపూర్,మీర్జాపూర్ గ్రామాలను ఆకస్మికంగా సందర్శించి అంతర్గత సిసిరోడ్లు,హరితహారం, నర్సరీలు, తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాలు,పల్లె ప్రకృతి వనాలు,ఉపాధిహామీ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామపంచాయతీలలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరంలో ఉపాధిహామీ కూలీలతో మూడు ముఖ్యమైన పనులను చేపట్టనున్నట్లు తెలిపారు.గ్రామాలలో పారిశుధ్య పనులు చేపట్టడంతో పాటు గ్రామకంఠం అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు.ప్రతి గ్రామంలో రైతులను ఒప్పించి కొత్తగా రెండు కిలోమీటర్ల మేర ఫార్మేషన్ రోడ్ల నిర్మాణపు పనులు చేపట్టడంతో భవిష్యత్తులో బిటి రోడ్లుగా మారి పోలాల విలువలు పెరిగి రైతులకు లాభాలు చేకూరే అవకాశం ఉందని వివరించారు.గ్రామంల్లో ఉపాధిహామీ కూలీలతో ఇరిగేషన్ చెరువుల కింద కాలువల పూడికతీత కార్యక్రమాలు చేపట్టాలన్నారు.ఉపాధి హామీ పనులకు ప్రతిరోజు 150నుండి 200మంది వరకు కూలీల సంఖ్యను పెంచాలని తెలిపారు.ఏప్రిల్ నుండి జూన్ నెల వరకు గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణపు పనులు చేపట్టడం జరుగుతుందన్నారు.ప్రతి గ్రామంలో ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి పనులను చేపట్టాలని వివరించారు.తిర్మలాపూర్,మీర్జాపూర్ గ్రామాల్లో చేపట్టిన హరితహారం పనులను చూచి సర్పంచి కమ్లీబాయి పెంటయ్యను అభినందించారు.జాబ్ కార్డులు ఉన్న ఉపాధిహామీ కూలిలకు ఈ ఆర్థిక సంవత్సరంలో వందరోజుల పనిదినాలు కల్పించి అన్ని గ్రామ పంచాయతీలలో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.తిర్మలాపూర్ నర్సరీకి అదనపు బోరు మంజూరి చేయాలని సర్పంచ్ కోరగా,వెంటనే బోరుబావితోపాటు మోటారును మంజూరీ చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జాతీయ రహదారినుండి తిర్మలాపూర్ గ్రామమానికి వెళ్లే ప్రధానరహదారి గుండా కరెంట్ సౌకర్యం కల్పించాలని సర్చర్ కోరగా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ కృష్ణన్,తహాశీల్దారు మోహన్ ఎంపిడిఓ ఉమాదేవి,ఎంపిఓ సుందర్,పలు శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



పూడూరు మండలం తిర్మలాపూర్ గ్రామపంచాయతీలో హరితహారం మొక్కలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తదితరులు

## మళ్లీ ప్రొటోకాల్ వివాదం

**- ఎమ్మెల్యే ముందే కొట్లాట**
**- సభ వేదికపై నుండి వెళ్లిపోయిన ఎమ్మెల్యే**

**బషీరాబాద్,ఏప్రిల్ 19,ప్రభాతవార్త:**

పల్లె పల్లెకు పైలెట్ కార్యక్రమంలో రెండవ రోజు కూడా ప్రోటోకాల్ వివాదం కొట్టుకొని ఒంటిపై దుస్తులు చించుకునే దాకా వచ్చిన సంఘటన బషీరాబాద్ మండల పరిధిలోని గోట్టిగ ఖుర్దు గ్రామంలో చోటుచేసుకుంది.పల్లె పల్లెకు పైలెట్ కార్యక్రమంలో ఎమ్మెల్యే అనుచరులు ప్రోటోకాల్ పాటించటం లేదంటూ గొట్టిగ ఖుర్దు సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు.గ్రామంలో ఏర్పాటు చేసిన సభ వేదికపై మహిళా ఉపసర్పంచ్ కు స్థానం ఇవ్వకుండా బషీరాబాద్ వైస్ ఎంపిపి జడల అన్నపూర్ణ భర్త అనంతయ్య కూర్చొని మహిళా ఉపసర్పంచ్ ను నిలబెట్టటంతో ఇద్దరి మధ్య మాటల యుద్ధం కొనసాగింది.పైగ సమావేశానికి సర్పంచ్ కు సైతం పిలవకపోవటంతో ఒకరినొకరు బహిరంగంగా కొట్టుకున్నారు.సభ వేదికపై కూర్చున్న ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కార్యక్రమాన్ని వదిలి వెళ్ళిపోయారు.ఈ సందర్భంగా సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే వర్గీయులు కావాలని కక్షపూరితంగా సర్పంచ్‌లను అవమానిస్తున్నారని అన్నారు.ఎమ్మెల్యే వర్గీయుల తీరుపై ఎమ్మెల్సీ వర్గీయులు ఆసహనం వ్యక్తం చేస్తున్నారు.బిఆర్ఎస్ పార్టీ వర్గపోరుతో నాయకులు తీవ్ర ఇబ్బందులకు గరువుతున్నారని ఈ వర్గపోరు దరిద్రం పార్టీ నుండి ఎప్పుడు వీడుతుందో అని బిఆర్ఎస్ నాయకులు అంటున్నారు.

# మహిళల హక్కుల పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం

**-రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌సర్సన్ సునీతాలక్ష్మారెడ్డి**

**చేవెళ్ల, ఏప్రిల్ 19, ప్రభాతవార్త**

మహిళల హక్కుల పరిరక్షణే ద్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర మహిళా కమీషనన్ చైర్‌సర్సన్ సునీతాలక్ష్మారెడ్డి అన్నారు.బుదవారం రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్‌లో కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ శాఖ అదికారులతో కమీషన్ సభ్యుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమీషనన్ చైర్‌సర్సన్ సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ మహిళల సమస్యల పరిష్కారానికి కమీషన్ కృషి చేస్తుందన్నారు. మహిళల హక్కులకు భంగం కలిగినప్పుడు బాధితులకు తగిన న్యాయం చేస్తూ వారికి అండగా నిలుస్తున్నామన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను వినియోగించుకుని సమాజంలో బాలికలు, యువతులు ఉన్నత చదువులు చదువుకుని ఉన్నత శిఖరాలను అవరోదించాలన్నారు. మహిళ హక్కుల పట్ల అవగాహన కల్గిఉండాలన్నారు. మహిళ ఉద్యోగులు ఎక్కువగా పనిచేసే శాఖలు మహిళల రక్షణకై జిల్లా అధికారులలో కమీటిలను ఏర్పాటు చేయాలన్నారు. కలెక్టర్ హరిష్ మాట్లాడుతూ మహిళలు, బాలల సంరక్షణ కోసం రాజ్యాంగంలోని చట్టాలను అనుసరిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రకాల చర్యలు చేపడుతుందన్నారు. చట్టాలను పకడ్బందీగా అమలు చేసినప్పుడే ఫలితాలు వస్తాయన్నారు.జిల్లా ఉన్నతాధికారులు మొదలుకోని అంగన్‌వాడీ కార్యకర్త వరకు ప్రతి ఒక్కరు పరిశీలించాలని సూచించారు. ఎక్కడైనా అమలు తీరులో లోపం ఉంటే అదికారుల దృష్టికి తెవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి సాయిశ్రీ, న్యాయవాది మంజూష, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిక్‌జైన్, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, జిల్లా సంక్షేమ శాఖ అధికారి మోతి అదికారులు పాల్గోన్నారు.



కలెక్టరేట్ జ్యాతి వెలిగించి అవగాహన సదస్సును ప్రారంభిస్తున్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌సర్సన్ సునీతాలక్ష్మారెడ్డి

## ఓపెన్ 10 వ తరగతి,ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ఓపెన్ 10వ తరగతి,ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.బుధవారం పదవ తరగతి,ఇంటర్మీడియట్ ఓపెన్ పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.....పరీక్షలను ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించాలని ఆయన సూచించారు.ఓపెన్ పదవ తరగతి ,ఇంటర్మీడియట్ పరీక్షలు ఈనెల 25 నుండి మే 4వ తేది వరకు ఉదయం 9 నుండి 12 గంటల వరకు అదేవిధంగా 2:30 నుండి 5 :30 వరకు రెండు దఫాలుగా పరీక్షలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.పదవ తరగతి పరీక్షలకు సంబంధించి వికారాబాద్ 1,తాండూరులో 2 పరీక్ష కేంద్రాల్లో 2668 మంది హాజరు కానున్నట్లు అదే విధంగా ఇంటర్ పరీక్షలకు వికారాబాద్ 3,తాండూరులో 3 పరీక్ష కేంద్రాల్లో 5129 మంది పరీక్షలకు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు.ప్రాక్టికల్ పరీక్షలకు తాండూరులో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్స్,వాచ్‌లను అనుమతించకూడదని తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు.పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించాలని ఆయన తెలిపారు.పరీక్ష కేంద్రం వద్ద అత్యవసర మందులతో పాటే ఏఎన్ఎం,సిబ్బంది నియమించాలని వైద్యాధికారికి సూచించారు.బస్సులను పరీక్ష సమయాలను దృష్టిలో పెట్టుకొని నడిపించాలని తెలిపారు.ఎప్పటికప్పుడు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసేందుకు వీలుగా ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్,9 మంది సిట్టింగ్ స్క్వాడ్లను నియమించడం జరిగిందని అన్నారు.పరీక్షలను అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రశాంత వాతవారణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.సమీక్ష సమావేశంలో డిఈఓ రేణుకాదేవి,అడిషనల్ ఎస్పీ మురలీధర్ రావు,డిఎంహెచ్‌ఓ పాల్వాన్ కుమార్,విద్యుత్ శాఖ ఏడి రామచంద్రయ్య,హెడ్ పోస్ట్ మాస్టర్ అయూబ్,ఆర్టిసి ట్రాఫిక్ ఇంచార్జీ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలతో మేలు

-బిజెపికి ఆకర్షితులౌతున్న యువత: ఈటల



ఎమ్మెల్యే రాజేందర్ సమక్షంలో బిజెపిలో చేరుతున్న చౌదరిగూడ యువకులు

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:**
బిజెపి వైపు యువత అడుగులు వేస్తున్నారని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడకు చెందిన పలువురు యువకులు బుధవారం బిజెపిలో చేరారు. మండలశాఖ అధ్యక్షులు చలువాది ప్రవీణ్‌రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఈటల సమక్షంలో వారు పార్టీలో చేరారు. రాష్ట్రశాఖ మాజీ ఉపాధ్యక్షులు పెద్ది మోహన్‌రెడ్డి, ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డిల ద్వారా ఇతర పార్టీకి చెందిన యువకులు బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ఈటల వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో అన్ని వర్గాలకు ఎంతో ప్రయోజనం కల్గుతుందని రాష్ట్ర వ్యాప్తంగా యువత బిజెపిలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని ఎమ్మెల్యే ఈటల పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కంభం లక్ష్మారెడ్డి, మండలశాఖ ప్రధానకార్యదర్శులు కొటగిరి ప్రభంజన్‌గౌడ్, రాచకట్ల శ్రీశైలం, సొసైటీ మాజీ వైస్‌చైర్మన్ ఎలిమినేటి శ్రీనివాస్‌రెడ్డి, వార్డుసభ్యులు బేలె సురేశ్, నాయకులు కొత్త బాలుయాదవ్, కొమటిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, రమేశ్‌నాయుడు, నరేందర్‌రెడ్డి, వేమన్‌ప్రభ, ఉదయ్, పవన్‌కుమార్, సాయి, బాలకృష్ణ, అర్జున్ యాదవ్, శివ, వినోద్‌కుమార్, నవీన్, శివ, తరుణ్‌సాయి, సుమంత్, తేజ బన్నీ, ధర్మతేజ, దినేశ్, ప్రశాంత్‌రెడ్డి, భరత్, సిద్దు, సునంద్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సమావేశాలు: చైర్మన్ కొండల్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి.

**ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:**
పచ్చదనం, పరిశుభ్రత ఉండే విధంగా మున్సిపల్ సిబ్బందికి ప్రజలు సహకరించాలని చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని చైర్మన్ ప్రాతినిథ్యం వహిస్తున్న 5 వ వార్డులో వార్డు సమావేశం చైర్మన్ అధ్యక్షతన బుధవారం జరిగింది. వార్డులో పర్యటించి స్థానికంగా ప్రజలకు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డు ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తానని చైర్మన్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కమిషనర్, ఎ. సురేశ్, నాయకులు రాధారపు శ్రీశైలం, జితేందర్ నాయక్, నల్లవెల్లి రమేశ్, నల్లవెల్లి మురళి, సంతోశ్ నాయక్, విక్రమ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** మున్సిపల్ పరిధిలోని ఇరువురికి సీఎం రిలిఫ్ ఫండ్ చెక్కులను బుధవారం మంత్రి మల్లారెడ్డి పంపిణీ చేసినట్లు చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి తెలిపారు. మున్సిపల్ పరిధిలోని యంనంపేట్‌కు చెందిన గండిపల్లి అరుణకు 39 వేల రూపాయల చెక్కును, నారపల్లికి చెందిన కరుణకుమార్‌కు 30 వేల రూపాయల చెక్కును పంపిణీ చేసినట్లు చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు మందాడి సురేందర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంటు గొంగళ్ల బాలేశ్, నాయకులు సుర్వీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నోజిగూడలో చలివేంద్రం ప్రారంభం

**ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** మండు వేసవిలో ప్రయాణీకుల దాహార్తిని చలివేంద్రాలు తీర్చుతాయని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ అన్నోజిగూడలో బుధవారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని చైర్మన్ సమక్షంలో ఎఫ్ఎస్‌సీఎస్ మాజీ డైరక్టర్ బోయపల్లి సత్తిరెడ్డి రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రయాణీకులకు మంచినీరు అందించడం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కమిషనర్ సురేశ్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, కేఎం. రెడ్డి, జితేందర్ నాయక్, బి. రాజేశ్వర్ రెడ్డి, నల్లవెల్లి మురళి, తిలక్ నాయక్, సంతోశ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు రంజాన్ కానుకల పంపిణీ



మున్సిపల్ అన్నోజిగూడలో ముస్లీంలకు రంజాన్ కానుకలను పంపిణీ చేస్తున్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:**
రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని పోచారం మున్సిపల్‌తో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ముస్లీంలకు ప్రభుత్వం అందజేసిన కానుకలను బుధవారం ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. పోచారం మున్సిపల్ అన్నోజిగూడలో మైనారిటీ సెల్ అధ్యక్షుడు అంజాద్ ఆధ్వర్యంలో చైర్మన్ బి. కొండల్ రెడ్డి కొత్త దుస్తులను ముస్లీంలకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కౌన్సిలర్ బి. హరిప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు. ఘట్‌కేసర్ మండలంలోని అవుశాపూర్‌లో పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ వై. కావేరి ఆధ్వర్యంలో ముస్లీంలకు రంజాన్ కానుకలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఏలుసాని అయిలయ్య యాదవ్, వార్డు సభ్యులు కే. వీరేశం, బొడిగె శ్రీనివాస్ గౌడ్, నాయకులు కంచర్ల వెంకట్ రెడ్డి తదితరులున్నారు. మండలంలోని కొర్రెముల పంచాయతీ వద్ద ముస్లీంలకు గ్రామ సర్పంచ్ వెంకటేశ్ గౌడ్ రంజాన్ కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు బొడ్డు వినోదనాగార్జున, ఉప సర్పంచ్ కందుల రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### అక్షయ తృతీయను ఘనంగా జరుపుకోండి

శామీర్‌పేట ఏప్రిల్19,ప్రభాతవార్త : అక్షయ తృతీయ పండుగ సందర్భాన్ని పురస్కరించుకుని అగ్రగామి డిజిటల్ పేమెంట్ల వేదిక ఫోన్ పే ఒక ఉత్సాహపూరిత ఆఫర్‌ను ప్రకటించింది. ఏప్రిల్ 23న యాప్ ద్వారా కొనుగోలు చేసిన డిజిటల్ బంగారం పై తప్పనిసరి క్యాష్ బ్యాక్‌ను ఫోన్ పే అందిస్తుంది. యాప్ ద్వారా ఉచితంగా నిల్వ చేసుకునే సౌలభ్యం, తయారీ ఖర్చులు లేకుండా కస్టమర్లు అత్యంత నాణ్యమైన 24కె బంగారాన్ని కొనుగోలు చేయవచ్చుని ఇంకా ఎన్నో పొందవచ్చేని వెల్లడించింది.

# కళ్యాణలక్ష్మి,షాదిముబారాక్ పథకం అమలు దేశంలోనే చారిత్రాత్మకం

-మంత్రి సిహెచ్ మల్లారెడ్డి

**శామీర్‌పేట, ఏప్రిల్ 19, ప్రభాతవార్త**
తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి,షాదిముబారక్ పథకం అమలులో దేశంలోనే తెలంగాణ చారిత్రాత్మకమని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి పేర్కొన్నారు. బుధవారం శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను ఆయన విచ్చేసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. శామీర్‌పేట మండలంలోని వివిధ గ్రామాల వారికి 61చెక్కులు, తూంకుంట మున్సిపాల్టీలోని వివిధ గ్రామాలు వార్డుల వారికి 27చెక్కులను, మొత్తం 88మందికి మంత్రి మల్లారెడ్డి ఆ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగ జరిగిన సమావేశంలో మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక సహాయం అందించటానికి రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం కింద లక్షా116రూపాయలు చొప్పున ఒక్కొక్కరికి అందజేస్తుందన్నారు. పేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవటానికి రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను కూడ అమలు చేస్తుందన్నారు. ఆసరాఫింఛన్లు, రైతు బంధు, రైతుభీమా, పలు రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి ఇంటా ఏదో రకంగ లబ్ధి చేకూరుస్తుందన్నారు. పిల్లలను చదివించాలని, చదివిస్తేనే కుటుంబాలు ఆర్థికంగ బాగుపడుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యతగల విద్యను అందించటానికి గురుకుల పాఠశాలలు, కళాశాలలను ఏర్పాటు చేసిందన్నారు. ఎవరి మాటలు నమ్మవద్దని, ఇతర పార్టీలు అధికారంలోకి వస్తే వస్తే పథకాలు నీరుగారుతాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించటంలో దేశంలోనే ఆదర్శంగ నిలుస్తుందని మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, తూంకుంట మున్సిపల్ వైస్‌చైర్మన్ పి.వాణివీరారెడ్డి, మండల తహసీల్దార్ సత్యనారాయణ,ఆర్ఐ కుమార్, జడ్పీకోఆప్షన్ జహీర్, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్, తూంకుంట మున్సిపాల్టీ బిఆర్ఎస్ అధ్యక్షులు నోముల శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు గుర్క కుమార్‌యాదవ్, ఎస్.మోహన్‌రెడ్డి, ధార భాస్కర్, ఎం.గీత, సుజాత, ఎంపిటిసిలు డి.సాయిబాబు, కె.అశోక్, ఇందిర, మరి కొందరు, తూంకుంట కౌన్సిలర్లు ఇ.ఉమశ్రీనివాస్, పి.నర్సింగ్‌రావుగౌడ్, యాదమ్మనర్సింగ్, కె.ఉమఅంజనేయులు, కె.సురేశ్, మరి కొందరు, మండల రైతుసంఘం అధ్యక్షులు కె.కృష్ణారెడ్డి, ఎఎంసి వైస్‌చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, పలు గ్రామాల నాయకులు ఇ.శ్రీనివాస్, సి.శ్రీనివాస్‌రెడ్డి, బి.సత్యనారాయణగౌడ్, ఎ.రాజిరెడ్డి, ప్రసాద్, వెంకట్‌రెడ్డి, జగదీశ్వర్‌గౌడ్, నర్సింహ్మారెడ్డి, ప్రభాకర్, రమేశ్, పలువురు నాయకులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.



శామీర్‌పేట ఎంపిడిఓ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి,షాదిముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందజేసిన రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న ఎంపిపి,జడ్పీటిసి,తదితరులు

# ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి

-అంబేద్కర్ భవన నిర్మాణంకు రూ.15లక్షలు నిధులు మంజూరు ఉత్తర్వులు ఇచ్చిన వైనం



15లక్షలు కేటాయిస్తు ఉత్తర్యు పత్రాన్ని నాయకులకు అందజేసిన టిపిసిసి అధ్యక్షులు,ఎంపి రేవంత్‌రెడ్డి,పాల్గొన్న హరివర్ధన్‌రెడ్డి,తుంకిమల్లేశ్ తదితరులు

**శామీర్‌పేట, ఏప్రిల్ 19, ప్రభాతవార్త**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి రోజున శామీర్‌పేట మండల కేంద్రానికి విచ్చేసిన టిపిసిసి అధ్యక్షులు,మల్కాజ్‌గిరి ఎంపి ఎ.రేవంత్‌రెడ్డి అంబేద్కర్ భవన నిర్మాణంకు తన ఎంపి నిధుల నుంచి రూ.15లక్షల రూపాయలు ఇస్తున్నట్లు ప్రకటించిన విధంగ వారం రోజుల లోపే ఆ నిధులు కేటాయింపు మంజూరు ఉత్తర్వులను నాయకులకు అందజేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. బుధవారం ఉదయం శామీర్‌పేట మండలం నుంచి జిల్లా దళితసేన ప్రధాన కార్యదర్శి తుంకి మల్లేశ్, జడ్పీకాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ ఎస్.హరి వర్ధన్‌రెడ్డిలతో పాటు పలువురు మండల నాయకులు ఎంపి రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లారు. అయితే శామీర్‌పేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ భవన నిర్మాణంకు 15లక్షల రూపాయలు ఎంపి నిధుల నుంచి ఇస్తున్నట్లు, అదే విధంగ ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ నుంచి అంబేద్కర్ ఆడిటోరియంకు 1.50కోట్ల (కోటియాభైలక్షల రూపాయలు) మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదనలు చేశారని, జిల్లా దళితసేన నాయకులు తుంకి మల్లేశ్ పేర్కొన్నారు. టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి హరివర్ధన్‌రెడ్డి, జిల్లా, మండల దళితసేన నాయకులను రేవంత్‌రెడ్డి నివాసానికి తీసుకవెళ్లటం జరిగిందన్నారు. అయితే ఈ నెల 14వ తేదీన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగ నగరం నుంచి మంచిర్యాల వెళ్తూ శామీర్‌పేట మండల కేంద్రం వద్ద అంబేద్కర్ విగ్రహంకు పూలమాల వేసి నివాళులు అర్పించి జరిగిన సమావేశంలో పాల్గొన్న టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి దళితసేన నాయకుల కోరిక మేరకు ఎంపి నిధుల నుంచి 15లక్షల రూపాయలు మంజూరు ఇస్తున్నట్లు ప్రకటించటం, వారం రోజులలోపే నిధుల మంజూరు ఉత్తర్వులు ఇవ్వటం సంతోషంగ ఉందని ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని ఆయనకు దన్యవాదాలు తెలిపినట్లు దళితసేన నాయకులు,పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఎంపి రేవంత్‌రెడ్డిని జిల్లా,మండల నాయకులు సన్మానించి దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, మండల నాయకులు తుంకి బిక్షపతి, కె.గణేశ్, బి.నాగరాజు, కైర యాదగిరి, దేవిడ్, బిక్షపతి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## శామీర్‌పేట పెద్ద చెరువు కట్టమైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ ఎల్.రమణ



శామీర్‌పేట పెద్ద చెరువు కట్టమైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ ఎల్.రమణను సన్మానించిన ఆలయ కమిటీ అధ్యక్షులు కృష్ణ, కార్యదర్శి వెంకట్‌రెడ్డి, సభ్యులు, తదితరులు

**శామీర్‌పేట, ఏప్రిల్ 19, ప్రభాతవార్త**
శామీర్‌పేట పెద్ద చెరువు కట్ట మైసమ్మ అమ్మవారిని ఎమ్మెల్సీ ఎల్.రమణ బుధవారం ఉదయం విచ్చేసి దర్శించుకున్నారు. ఆయన శామీర్‌పేట పెద్ద చెరువు కట్టమైసమ్మ అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆ తరువాత ఆలయ కమిటీ అధ్యక్షులు కృష్ణ, ప్రధాన కార్యదర్శి వంగ వెంకట్‌రెడ్డిలు ఆయనను సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగ శామీర్‌పేట పెద్ద చెరువు కట్ట మైసమ్మ ఆలయం ముందు సిసి రోడ్డు ఏర్పాటుకు నిధులు మంజూరు ఇవ్వాలని ఎమ్మెల్సీ రమణను కోరటం జరిగిందని చెరువు కమిటీ వారు పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుతో మాట్లాడి శామీర్‌పేట పెద్ద చెరువు కట్టమైసమ్మ ఆలయం వద్ద సిసి రోడ్డుకు నిధులు ఇవ్వాలని ఫోన్‌లో మాట్లాడినట్లు ఆయన స్పందించినట్లు ఎమ్మెల్సీ రమణ తెలిపారని కృష్ణ, వెంకట్‌రెడ్డి, సభ్యులు వాసలమర్రి శ్రీను, మంగళారపు రాజు పాల్గొన్నారు.

## సాంకేతిక అప్‌స్కిల్లింగ్ పరిజ్ఞానం పెంచుకోవాలి



ఏయూలో జరిగిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న భానేతేజ

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:**
సాంకేతిక విద్యతో పాటు అప్‌స్కిల్లింగ్‌పై అవగాహన పెంచుకోవాలని ఆస్మాసిస్ సాఫ్ట్‌వేర్ సోల్యూషన్స్ అసిస్టెంట్ హెచ్ఆర్ భానుతేజ అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో మెకానికల్, కెమికల్, సాంకేతిక విభాగాల అఫ్‌స్కిల్లింగ్‌పై అవగాహన కల్పించారు. అనురాగ్ యూనివర్సిటీ రెండో సంవత్సరం చదివే విద్యార్థి కెమికల్, మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ప్రొఫెసర్లు ఎస్.మధు, విభాగాల అధిపతి ఇంచార్జ్ డైరక్టర్ ఐఐసీ ప్రతిభ, ఐఐసీ మెకానికల్ ఇంజనీరింగ్ కోఆర్డినేటర్ అర్జున్‌రెడ్డి, ఐఐసీ ఇంజనీరి ంగ్ కోఆర్టినేటర్ సాయి చంద్ర, కెరియర్ గైడెన్స్ సెల్ సమన్వయకర్త శ్రావణ్‌కుమార్, మెకానికల్ విభాగం అధ్యా పకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో సమస్యలు లేకుండా చూసుకోవాలి

- జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి

**షాద్‌నగర్, ఏప్రిల్ 19, (ప్రభాతవార్త) :** మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ, మంచి నీటి సౌకర్యం వంటి పనుల్లో సమస్యలు లేకుండా చూసుకుంటూ పనులను త్వరగా పూర్తి చేసేలా చూడాలని జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి అన్నారు. బుధవారం షాద్‌నగర్ ఎంపీడీఓ కార్యాలయం సమావేశ మందిరంలో అధికారుల వారాంతపు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రాదేశిక సభ్యుడు వెంకట్‌రాంరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అభివృద్ధి పనుల్లో ఎలాంటి సమస్యలు రాకుండా త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా అధికారులకు ఎప్పటికప్పుడు పర్యావేక్షించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా ఉపాధి హామీ, మంచినీటి సౌకర్యం వంటి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె.వినయ్‌కుమార్, సూపరింటెండెంట్ శారద, ఏపీఓ అరుణ, ఎంఈఓ శంకర్, ఏఈ యాదగిరి, వివిధ మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.




సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి.

## ఎయిర్‌పోర్టులో చిన్న జీయర్ స్వామికి ఘన స్వాగతం

-ఎయిర్‌పోర్టులో భక్తులు అభిమానుల కోలాహలం



ఎయిర్ పోర్టులో చిన్న జీయర్ స్వామి స్వాగతం పలుకుతున్న దృశ్యం

**శంషాబాద్ ఏప్రిల్19,ప్రభాతవార్త :** ప్రముఖ ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామికి శంషాబాద్ ఎయిర్ పోర్టులో భక్తులు ఘనంగా స్వాగతం పలికారు. కేంద్ర ప్రభుత్వం పద్మ భూషణ్ అవార్డుతో సత్కరించిన అనంతరం ఆయన మొదటిసారి హైదరాబాద్ నగరానికి విచ్చేసిన సందర్భంగా బిజెపి రాష్ట్ర నియోజకరవ్గం నాయకుడు బుక్క వేణుగోపాల్ ఆదేశాల మేరకు బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క కృష్ణ,మండల బిజెవైఎం అధ్యక్షుడు బుక్క ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. బివిజి యువసేన ఆధ్వర్యంలో భారీ గజమాలతో చిన్న జీయర్ స్వామిని సన్మానించారు. అనంతరం 500మంది భక్తులతో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుండి పెద్ద జీయర్ స్వామి విగ్రహం వరకు ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్కుడ ఎంపిటిసి గౌతమి అశోక్,గోనె వెంకటరమణ,కనకమామిడి కృష్ణ,మల్చలం మహేష్,బురుకుంట నాగేష్,పర్వతం,వినోద్ కుమార్, మేడిబాయి శ్రీనివాస్,బురుకుంట భాస్కర్ అంజి,సన్నీరాజ్,పాల్గొన్నారు.

## ప్రమాదాల పట్ల విద్యార్థులకు అవగాహన

**షాద్‌నగర్, ఏప్రిల్ 19, (ప్రభాతవార్త) :**
అనుకొని సమయాల్లో ప్రమా దాలు సంబవిస్తే ఎలా అప్రమత్తంగా ఉండాలి, ఎలాంటి చర్యలు తీసు కోవాలనే పలు విషయాలపై బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో విపత్తుల అప్రమత్తత, నివారణ చర్యలపై ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టి విద్యార్థులకు అవగాహన కల్పించారు. షాద్‌నగర్ ఫైర్ స్టేషన్ సిబ్బంది గోపీనాథ్ బృందం ఈ కార్యక్రమాన్ని చేపట్టి విద్యార్థులకు ప్రమాదాల పై మెలకువలు నేర్పించారు. అదేవిధంగా కొంతమంది విద్యార్థులతో స్వయంగా చేసి చూపించేలా వారికి ప్రాక్టికల్‌గా చేసి చూపించారు. ముఖ్యంగా ప్రమాదాలు సంభవించినప్పుడు క్షతగాత్రులను ఎలా రక్షించాలి, గ్యాస్ సిలిండర్ పేలినప్పుడు ఎలా అప్రమత్తంగా ఉండాలి, నీటిలో మునిగిపోతున్న వారిని ఎలా రక్షించాలి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బానుప్రకాష్, ఎన్ఎస్ఎస్ యూనిట్ కోఆర్డినేటర్ రవీందర్‌రెడ్డి, ఫైర్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు రంజాన్ దుస్తుల పంపిణీ



మక్కామసీదులో ముస్లీంలకు దుస్తులను అందిస్తున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

**కొడంగల్,ఏప్రిల్ 19ప్రభాతవార్త**
రంజాన్ పండుగ సందర్భంగా ముస్లీం సోదరులకు ముదస్తుగా దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని పాత 5 మండలాలకు కలిపి మొత్తం 1500 మందికి కొత్త దుస్తులు రావడం జరిగింది. ఈ క్రమంలో బుధవారం మున్సిపల్ పరిధిలో ని జామమసీదులో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పాల్గొని పలువురు ముస్లీంలకు ప్రభుత్వం నుంచి సరఫరా అయిన నూతన దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల పండుగలకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. హిందు మహిళలకు బతుకమ్మ చీరలు,క్రిస్టియన్‌లకు క్రిస్మస్ కానుకలు,పేద ముస్లీంలకు రంజాన్ తోఫా నూతన దుస్తులు అందించి ఆదుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం మిగితా రెండు మసీదుల్లో కలిపి 120 మందికి దుస్తులను అందించారు. కార్యక్రమంలో రెవెన్యూ ఆర్ఐ రాఘవేందర్‌తో పాటు మాజీ సర్పంచ్ రమేష్‌బాబు,మతపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి



మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్

**కీసర,ఏప్రిల్19,ప్రభాతవార్త:**
కంటి వెలుగును ప్రతి ఒక్కరూ వినియోగించుకొని విజయవంతం చేయాలని దమ్మాయిగూడ మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. బుదవారం మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు కౌన్సిలర్ వసుపతి రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమే ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఇతర కంటి సమస్యల అన్ని సేవలు ఉచితంగా అందిస్తారన్నారు. అవసరమున్న వారికి మందులు ఇస్తారన్నారు. తీవ్రమైన కంటి వ్యాధుల నివారణపై పౌరులకు అవగాహన కల్పిస్తారన్నారు. పేద,మధ్య తరగతి ప్రజలకు కంటి పరీక్షలు 100 రోజుల పాటు నిర్వహించి మందులు,కంటి అద్దాలను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ స్వామి,వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి,డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## హరితహారం చెట్లను నరకిన రియల్టర్లకు జరిమాన

(" వార్త ఎఫెక్ట్ ")



హరితహారం కింద చెట్లను నరికిన రియాల్లర్లకు జరిమానా విధిస్తున్న పంచాయతీ కార్యదర్శి సురేశ్‌రెడ్డి

**కీసర,ఏప్రిల్19,ప్రభాతవార్త:**
గోదుమకుంట గ్రామంలోని సర్వే నంబరు 2లో ఇటీవల హరితహారం కింద నాటిన చెట్లను రియాల్టర్లు నరికిన విషయం విదితమే. ఈ వార్తను ప్రభాతవార్తలో ప్రచురితమైంది. దీనికి స్పందించిన పంచాయతీ కార్యదర్శి సురేశ్‌రెడ్డి రియాల్టర్లకు 5 వేల రూపాయలు జరిమానా విధించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ హరితహారం కింద నాటిన చెట్లను ఎంతటి వారి పైన అయిన సరే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## నాగారం మున్సిపల్ అభివృద్ధి పనులపై బ్రోచర్ విడుదల

**కీసర,ఏప్రిల్19,ప్రభాతవార్త:**
నాగారం మున్సిపల్ పరిధిలో గత మూడు సంవత్సరాల నుండి చేసిన అభివృద్ధి పనుపై మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి బుదవారం బ్రోచర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి చేసిన అభివృద్ధి పనులపై విడుదల చేసిన బ్రోచర్‌ని ప్రతి వార్డులో ప్రజలకు తెలియజేయడానికి కౌన్సిలర్‌లు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ వాణిరెడ్డి,వైస్ చైర్మన్ బండారి మల్లేష్,మేనేజర్ చంద్రశేఖర్,కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింల ఆర్థికాభివృద్ధే బీఆర్ఎస్ లక్ష్యం



నాగారం మున్సిపల్ కార్యాలయంలో ముస్లింలకు రాంజాన్ కిట్లను అందజేస్తున్న చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర,ఏప్రిల్19,ప్రభాతవార్త:**
ముస్లింల ఆర్థికాభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. బుదవారం మున్సిపల్ కార్యాలయంలో ముస్లిం సోదర,సోదరీమణులకు రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముస్లింలను ఎంతగానో ఆదుకుంటుందన్నారు. వారి సంక్షేమం కోసం అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడంతో పాటు వారి కుటుంబాలకు ఆర్థికంగా ఆదుకోవడం కోసం ప్రభుత్వం షాదీ ముబారక్ పథకం అమలు చేసి వారికి ఒక లక్షకు పైగా రూపాయలు అందజేసి ఆదుకుంటుందన్నారు. అంతే కాకుండా రంజాన్ పండుగకు వారికి నిత్యావసర వస్తువులను కూడా అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ వాణిరెడ్డి,మేనేజర్ చంద్రశేఖర్,వైస్ చైర్మన్ బండారి మల్లేష్, కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు ఆదామ్ షఫీ,యూత్ అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, నాయకులు సాయినాథ్‌గౌడ్,శ్రీకాంత్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వంలో మెరుగైన గొల్ల కురుమల జీవన విధానం



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ గూడూరు లక్ష్మి నరసింహా

**కడ్తాల్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :**
తెలంగాణ ప్రభుత్వం కులవృత్తుల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆర్థికంగా వెనుకబడి ఉన్న అన్ని వర్గాల వారిని ఆర్థికంగా బలోపేతం చేయడంలో దేశానికి ఆదర్శంగా నిలిచిందని కడ్తాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మినరసింహారెడ్డి అన్నారు. గొర్రెల కాపరుల సహకార సంఘం కడ్తాల్ అధ్యక్షులు క్యామ శేఖర్ అన్నారు. బుధవారం రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంపై స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గూడూరు లక్ష్మి నరసింహారెడ్డి అధ్యక్షతన గొర్రె కాపరులతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో సర్పంచ్ మాట్లాడుతూ కడ్తాల్ పరిధిలో రెండవ విడతలో మొత్తం 149 యూనిట్లు ఉన్నట్లు, యూనిట్ ధర 1,75,000 కాగా రైతు నేరుగా తన అకౌంట్ నుండి 43,750 (25%)శాతం చెల్లించాలని, ప్రభుత్వం 1,31,250 (75%) సబ్సిడి అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ రామకృష్ణ,మార్కెట్ డైరెక్టర్ లాయక్ అలీ, సింగిల్ విండో డైరెక్టర్ చేగూరి వెంకటేష్, వార్డు సభ్యులు నరేందర్‌రెడ్డి,మల్లయ్య నాయకులు రాంచందర్ నాయక్, గోరెటి యాదయ్య, ఇప్పల్ల కృష్ణయ్య, గూద రాములు, కడారి రమేష్, కౌశిక జంగయ్య, బండశ్రీను, నార్లకంటి రాజు, పిప్పల్ల రాఘవేందర్, నార్లకంటి లక్ష్మినారాయణ, రామచంద్రయ్య, క్యామ వెంకటేష్, పశువైద్యాధికారి భానునాయక్, కార్యదర్శి జగన్ తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకాలు చదవి బహుమతిగా ఇవ్వండి

చేవెళ్ల ఏప్రిల్19,ప్రభాతవార్త : ప్రపంచ పుస్తక దినం ఆదివారం జరుపుతున్న నేపథ్యంలో అమేజాన్ తమ ఏడాది పొడవునా నిర్వహించే గిఫ్ట్ బుక్ కాంపైన్‌ను ప్రకటించింది. పుస్తకాలు చదివి మరియు వాటిని బహుమతులుగా ఇచ్చే సంస్కృతిని ప్రేరేపించాలని ఉద్దేశ్యంతో కాంపైన్ ఇస్తూనే ఉండవలసిన బహుమతి ప్రాధాన్యతపై దృష్టి కేంద్రీకరించింది. కస్టమర్స్ వయో సమూహాలు మరియు శైలిలో ఉత్తేజ భరితమైన ఆఫర్స్ మరియు డీల్స్‌ను ప్రత్యేకంగా రూపొందించిన గిఫ్ట్ ఏ బుక్ స్టోర్ ఫ్రంట్‌లో గుర్తించవచ్చు. మేక్ ఇండియా రీడ్‌కి తమ కొనసాగిస్తున్న ప్రయత్నంలో భాగంగా అమేజాన్ ద్వారా ఈ చొరవ ఆరంభించబడింది.

## ముదిరాజ్ సంఘం అదనపు భవన నిర్మాణానికి శంకుస్థాపన



ముదిరాజ్ భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్ ఏప్రిల్ ,ప్రభాతవార్త :**
శంషాబాద్ పట్టణ పరిధిలోని సిద్ధాంతి బస్తిలో ముదిరాజ్ అదనపు భవన నిర్మాణం కోసం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బుధవారం శంకుస్థాపన చేశారు.స్థానిక కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్, మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మామహేందర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ..అన్ని కుల సంఘాల వారికి ఆత్మగౌరవ భవనాలను నిర్మించి ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నదని తెలిపారు.ముదిరాజ్ భవనానికి 50లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని త్వరలో పనులను చేపట్టి పూర్తి చేయడం జరుగుతుందని వివరించారు.స్థానిక కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్ సంఘం నాయకులను ఆయన అభినందించారు.ఈ భవనాలు పేద ప్రజల సంక్షేమం కోసం వినియోగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రసంగించిన మేకల వెంటేష్ ముదిరాజ్ ప్రకాష్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.భవన నిర్మాణానికి 50లక్షల రూపాయలు కేటాయించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ముదిరాజ్‌ల అందరూ ప్రకాష్ గౌడ్ అండగా ఉంటారని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మామహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేష్ గౌడ్,మాజీ సర్పంచ్ గణేష్ గుప్తా, సీనియర్ నాయకుడు నీరటి రాజు ముదిరాజ్,జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బైరమోని మల్లేష్ ముదిరాజ్,ముదిరాజ్ సంఘం నాయకులు మెరుగు సురేష్,బి కిష్టయ్య,జయశంకర్,సిద్ధేశ్వర్,దీపా మల్లేష్,ఎల్లయ్య, కుమార్ కొంకరి సతీష్,లోకేష్,కన్నయ్య, రమేష్,హరినాథ్, సుధాకర్, ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

## వివోఏల సమస్యలను పరిష్కరించాలి



**తలకొండపల్లి ఏప్రిల్19,ప్రభాతవార్త :**
వివోఏల సమస్యలను పరిష్కరించాలని వివోఏలు డిమాండ్ చేశారు. బుధవారం తలకొండపల్లి మండల కేంద్రంలో స్థానిక ఎంపిడివో కార్యాలయం ముందు రెండవ రోజు మండల అధ్యక్షుడు బాలకృష్ణ అధ్యక్షతన నిరసన దీక్ష చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధ్యక్షుడు అలువాల రవికుమార్ హాజరై మాట్లాడుతూ..వీఓఎల కనీస వేతనం 26వేల రూపాయలు మంజూరు చేయాలని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని అర్హులైన వివోఏలను సిసిలుగా గుర్తించాలని ఆన్‌లైన్ భారాన్ని తగ్గించి పనికి తగనగ వేతనం అమలు చేయాలని 10లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ గుమ్మడి కురుమయ్య ,వివోఏల మండల కార్యదర్శి శికళ ,ఉపాధ్యక్షుడు అరుణ,నర్సింహ,కోశాధికారి కల్పన,సలహాదారులు కృష్ణారెడ్డి వంకూరి నరసింహ,పి.నరసింహ,మండల కమిటీ సభ్యులు శివలీల,మాధవి,అంజయ్య,వనజ,స్వప్న ,మంగమ్మ ,శ్రీలత, మానస,యాదమ్మ,అరుణ,రాణి,తదితరులు పాల్గొన్నారు.

## 21న పడకల్‌లో ధాన్యం కేంద్రలు ప్రారంభం

**తలకొండపల్లి ఏప్రిల్19,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామంలో ఈనెల 21న ధాన్యం కేంద్రాలు ప్రారంభించనున్నట్లు సింగల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడినడ తెలిపారు.ప్రస్తుత సీజన్లో రైతులకు మేలు కోసం మండలంలోని తలకొండపల్లి,వెల్జాల్,రాంపూర్ ,గట్టుఇప్పలపల్లి ,చుక్కాపూర్,పడకల్ గ్రామాలలో వరి ధాన్యం కేంద్రాలను ప్రారంభించనున్నట్లు సింగిల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి తెలిపారు. పడకల్ గ్రామంలో ధాన్యంతో పాటు పొద్దు తిరుగుడు పంటను రైతల నుంచి కొనుగోలు చేస్తామని ఆయన అన్నారు.తలకొండపల్లి మండల కేంద్రంలో 75 లక్షలతో నిర్మించే గోదాం నిర్మాణానికి స్థాపన చేస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, నాగర్ కర్నూల్ ఎంపి పోతుగంటి రాములు,జిల్లా చైర్‌పర్సన్ తీగల అనితా రెడ్డి,ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి,సింగల్ విండో జిల్లా చైర్మన్ వెంకటేష్,తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ,ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్‌లు ముఖ్యఅతిథిగా హాజరవుతారని కడ్తాల్ మండలంలోని రావిచ్చాడు.చెల్లంపల్లి ,మాదారం,సాలార్పూర్ గ్రామాలతో పాటు తలకొండపల్లి మండలంలోని ప్రజాప్రతినిధులు,రైతలందరూ హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## పండగలు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి



ముస్లిం మహిళలకు రంజాన్ కానుకను అందజేస్తున్న ఎమ్మెల్యే, జడ్పీటీసీ,ఎంపీపీ

**షాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :**
పండుగలు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని ఎమ్మెల్యే కాలెయాదయ్య తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, ఎంపీపీ కోట్ల ప్రశాంతిమహేందర్‌రెడ్డిలతో కలిసి ముస్లింలకు రంజాన్ కానుక బట్టలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ఎంతో నిష్టతో ఉపవాసాలు ఉంటూ అల్లా కృపకు పాత్రులు కావడం గొప్ప భాగ్యమన్నారు. పండుగలను కులమతాలకతీతంగా జరుపుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ సైదులుగౌడ్, ఎంపీడీవో అనురాధ, కోఆప్షన్ సభ్యులు చాంద్‌పాష, మాజీ కోఆప్షన్ సభ్యులు అయూబ్, మైనార్టీసెల్ మండల అధ్యక్షులు ఇమ్రాన్, నాయకులు మతీన్, ప్రభాకర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ముక్రంఖాన్ తదితరులు ఉన్నారు.

## శ్మశనవాటికను కాపాడాలని వినతి

**తలకొండపల్లి ఏప్రిల్19,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల రాంపూర్ గ్రామానికి చెందిన గౌడ కులస్తులకు చెందిన శ్మశాన వాటిక ఆక్రమణకు గురైంది.దీంతో శ్మశాన వాటిక స్థలంను కాపాడాలని తలకొండపల్లి ఎమ్మార్వోకు గౌడ కులస్తులు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....శ్మశాన వాటిపై పంచనామ చేసి కులస్తులకు న్యాయం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు బత్తుల బాల కుమార్ గౌడ్,కల్వకురినత తాలూకా కన్వీకన్ ముకురాల అశోక్ గౌడ్,యం రాఘవేందర్ గౌడ్,అఖిల భారత గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర యూత్ వైస్ ప్రెసిడెంట్ ముక్తాల కృష్ణ గౌడ్,భాస్కర్ గౌడ్,తాలూకా యువజన విభాగం ఉపాధ్యక్షుడు చందుగౌడ్,కార్యదరినశ శేఖర్ గౌడ్, గౌడ సంఘం సినియర్ నాయకులు మాదాయపల్లి ఆయిల్ శ్రీనివాసులు గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



ఎంఆర్‌ఓకు వినతిపత్రం అందజేస్తున్న గౌడ కులస్తుల సంఘం సభ్యులు

# పేదలకు కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ పథకాలు వరం

### - ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి



లబ్ధిదారుకలు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యేలు.

**షాద్‌నగర్, ఏప్రిల్ 19, (ప్రభాతవార్త) :**
తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయినప్పటి నుంచి నేటి వరకు కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ పథకాలు నిర్విరామంగా అందజేస్తున్నామని, ఈ పథకాల ద్వార ఎందరో పేద ప్రజలకు లబ్ధి చేకూరిందని ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆధ్వర్యంలో స్థానిక కింగ్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను నియోజకవర్గంలోని లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని, నేడు అనేక రాష్ట్రాల్లో ఈ పథకాలు కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఆడబిడ్డ పెళ్లికి సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకం ఎంతో తోడ్పటును అందిస్తుందని, ఆడబిడ్డల తల్లిదండ్రులకు కొంత ఆసరాగా ఉంటుందని అన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి ఆడబిడ్డలను కన్న తల్లిదండ్రుల్లో చిరునవ్వులు చూడాలన్న ఉద్దేశంతో వారికి అండగా నిలబడుతూ ఎంతో ముందు చూపుతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. సీఎం కేసీఆర్ హృదయానికి దగ్గరైన పథకం ఇది అని ఆయన కొనియాడారు. రాష్ట్రంలో నేడు ప్రతి ఆడబిడ్డ పెళ్లికి ఈ పథకం అందేలా కృషిచేస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో సహితం ఇప్పటి వరకు ఎందరికో ఈ పథకం అందజేశామని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సహకారా సొసైటీ కార్పోరేషన్ చైర్మన్ రాజావరప్రసాద్, ఎంపీపీ ఖాజాఇద్రీస్, మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజన్, ఆర్డీఓ రాజేశ్వరి, మున్సిపల్ కమీషనర్ వెంకన్న, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే ఫైలట్ రోహిత్‌రెడ్డి



కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**తాండూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:**
కంటి సమస్యలతో బాధపడుతున్న నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు వెలుగులు పంచే విధంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిస్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఫైలట్ రోహిత్‌రెడ్డి అన్నారు. బుధవారం తాండూరు మున్సిపల్ పరిధిలోని 26వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి వార్డు కౌన్సిలర్ మంకాల రాఘవేంద్రతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల ఆరోగ్యం, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు కంటి సమస్యలతో బాధపడుతున్న వారి కోసం కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కంటి వెలుగు కార్యాక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు వారికి అవసరమైన మందులు, కంటి అద్దాలు ఉచితంగా అందించడం జరుగుతుందని అన్నారు. కంటి వెలుగు కార్యాక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పట్లోళ్ల దీప, మార్కెట్ కమిటి చైర్మన్ విఠల్‌నాయక్, కౌన్సిలర్లు సోమశేఖర్, సంగీత ఠాకూర్, నాయకులు పట్లోళ్ల నర్సింలు, శ్రీనివాస్‌చారి, బంటారం సుధాకర్, చెన్ బసప్ప, కోటం ప్రసాద్, కుంచెం మురళీధర్, రవి, నరేందర్, అశోక్, మహేష్, నిరంజన్, ప్రశాంత్, దినేష్, చందు, వైద్య అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పిలుస్తుంది రా



ఇంటికి ఇంటికి తెలుగుదేశంపార్టీ కరపత్రం అందజేస్తున్న తాలూకా కోఆర్డినేటర్ అండేకర్ యాదిలాల్

**ఆమనగల్లు, ఏప్రిల్19, ప్రభాతవార్త:** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే తెలుగుదేశంపార్టీ ఆవిర్భవించిందని ఆపార్టీ కల్వకుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ అండేకర్ యాదిలాల్ అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అనేక సంస్కరణలు, అభివృద్ధి, సంక్షేమ పథకాలకు నాంది పలికిందని ఆయన కొనియాడారు. టిటీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ పిలుపుమేరకు నియోజకవర్గ కోఆర్డినేటర్ అండేకర్ యాదిలాల్ ఆధ్వర్యంలో బుధవారం కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాలలో పార్టీ శ్రేణులు పర్యటించి ఇంటి ఇంటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసంధర్భంగా యాదిలాల్ మాట్లాడుతూ దశాబ్దాలు చరిత్ర కల్గిన టీడీపీ పేద, మధ్య తరగతి వర్గాల ప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. చౌకధరలకే నిత్యవసర వస్తువులను ప్రవేశపెట్టి దేశవ్యాప్త ఖ్యాతిని గడించిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజన్2020 మూలంగా రాష్ట్రం ఎంతో ప్రగతి సాధించిందని, ప్రపంచమే తెలుగునేల వైపు చూసేలా సుస్థిర పాలన అందించారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో టీడీపీకి ప్రజాభిమానం ఎంతో ఉందని వారి ఆదరణతోనే తెలంగాణలో తెలుగుదేశంపార్టీ పూర్వ వైభవం సంతరించుకుంటుందని యాదిలాల్ ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడి పిలుపు మేరకు చేపడుతున్న ఇంటికి ఇంటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని, ప్రజల ఆదరాభిమానాలతో తెలుగు తమ్ముళ్లు ఉత్సాహంగా ముందుకు సాగాలని యాదిలాల్ కోరారు. కార్యక్రమంలో ఎంగలి శ్రీధర్, ఎక్వాయిపల్లి గ్రామ సీనియర్ నాయకులు పాండు, జంగయ్య, వీరయ్య, సత్యం, జంగయ్య, రహీమ్, శివ, ప్రేమ్, శ్రీనాథ్, మహేందర్, ముద్విన్ గ్రామంలో శేఖర్, రజాక్, కృష్ణ, ముత్యాలు, శేఖర్, వెంకన్న, సరికొండ గ్రామంలో ఈశ్వర్, వెంకట్ రామకృష్ణ, నర్సింహ్మా, వెంకట్, మాడ్గుల మండలంలో యాదగిరి, రాములు, కె. రాములు తదితరులు పాల్గొన్నారు.

## వెలుగులు నింపుతున్న కంటి వెలుగు

**ఆమనగల్లు, ఏప్రిల్19, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న కంటి వెలుగు పథకం ఎందరో జీవితాలలో వెలుగులు నింపుతున్నదని సాంఘీక సంక్షమ స్టాండింగన కమిటీ చైర్మన్ జడ్పిటీసీ నేనావత్ అనురాధపత్యానాయక్ అన్నారు. పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలకు కంటి వెలుగు పథకం వరంలా మారిందని, దృష్టిలోపాలను గుర్తించడమే కాకుండా అవసరమైన వారికి అద్దాలు పంపిణి చేయడం వంటి కార్యక్రమం బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతుందని ఆమె కొనియాడారు. ఆమనగల్లు మండలం రాంనుంతల గ్రామపంచాయతీ పరిధిలోని గేటుతండా దగ్గర కొనసాగుతున్న కంటి వెలుగు కారక్రమాన్ని బుధవారం ఆగ్రామ సర్పంచ్ సోనశ్రీనునాయక్, ఎంపిటీసీ సరితపంతునాయక్‌తో కలిసి జడ్పిటీసీ అనురాధపత్యానాయక్ పరిశీలించారు. అనంతరం పరీక్షకు హాజరైన వారితో మాట్లాడి కార్యక్రమ నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా అనురాధపత్యానాయక్ మాట్లాడుతూ కంటి వెలుగు పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది తిరుపతిరెడ్డి, వార్డు సభ్యుడు మంగ్యానాయక్, సోమ్లనాయక్, రూప్‌సింగ్, మాల్యానాయక్, హేమ్లనాయక్, పుల్యానాయక్, వినోద్, కృష్ణ, లక్ష్మణ్, రైసల్, దోలి, జంగి, జ్యోతి తదితరులు ఉన్నారు.

**చీపునుంతల గ్రామంలో.....**

**తలకొండపల్లి ఏప్రిల్19,ప్రభాతవార్త :** కంటి వెలుగు పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బండి రఘుపతి సూచించారు.బుదవారం తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ బండి రఘుపతి,పిహెచ్‌సి డాక్టర్ కల్పన,డాక్టర్ స్నేహతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...కంటి వెలుగు పథకం గ్రామీణ ప్రజలకు చక్కటీ అవకాశామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మీదేవి,వార్డు సభ్యులు మల్లేష్,బలకుమార్ ,శేఖర్,శ్రీశైలం, పెంటయ్య,పిహెచ్‌సి రామచంద్రయ్య,వెలుగు ఇంచార్జీ నరసింహ,సెక్రటరీ యాదగిరి ,ఆశవర్కర్లు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌తోనే సమగ్ర అభివృద్ధి : సర్పంచ్ హబీబుద్దీన్

**యాచారం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** ప్రజల ప్రాథమిక అవసరాలను తీర్చడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందంజలో ఉన్నదని కొత్తపల్లి సర్పంచ్ ఎండి హబీబుద్దీన్ అన్నారు. బుధవారం యాచారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత 70 ఏళ్ల నుండి జరగని అభివృద్ధి టిఆర్ఎస్ హయాంలో ఎనిమిదేళ్లలో జరిగిందన్నారు. తెలంగాణ ప్రభు త్వం రోడ్ల విస్తరణ, అభివృద్ధిలో ముందంజలో ఉందన్నారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలో ప్రథమంగా నిలుస్తుందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం రైతుల అభి వృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని గుర్తు చేశారు. రాష్ట్రంలో,నియోజకవర్గంలో బిఆర్ఎస్ మరోసారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు.నియోజకవర్గరూపురేఖలు అతివేగంగా మారిపోతున్నాయని పేర్కొన్నారు.

## స్వచ్ఛభారత్ మిషన్‌పై శిక్షణా కార్యక్రమం



శిక్షణా కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు

**యాచారం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త**
స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని మహిళా సమైక్య భవన్‌లో బుధవారం స్వచ్ఛ భారత్ మిషన్‌పై అవగాహన, శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు స్వచ్ఛభారత్ మిషన్ శిక్షణ అధికారి, ఎంపీడీవో వెంకటయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు మరుగుదొడ్లను వినియోగించుకోవాలన్నారు. మూడు రోజుల శిక్షణా కార్యక్రమానికి ఎంపిపి కొప్పు సుకన్య భాషా, జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, యాచారం ఎంపీడీవో విజయలక్ష్మి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయితీ కార్యదర్శులు హాజరయ్యారు. గ్రామాల్లో నూరు శాతం ప్రజలు స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకుని సౌకర్యవంతమైన జీవితం గడపాలని కోరారు.

## ఉపాధి హామీ కూలీల పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న అంజయ్య, జగన్‌లు

**యాచారం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త**
ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీల పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి. అంజయ్య, కొత్తపల్లి ఉపసర్పంచ్ కావలి జగన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి పనులను వారు పరిశీలించి కూలీలతో మాట్లాడారు. వేసవి ఎండలను సైతం భరిస్తూ ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు గత కొన్ని వారాల నుండి రావాల్సిన బిల్లులను చెల్లించకపోతే పేద ప్రజలు ఎలా జీవించాలని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొందన్నారు. అధికారులు పరిశీలించి పెండింగ్ బిల్లులు చెల్లించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టంలో తీసుకువచ్చిన మార్పులతో కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఉపాధి కూలీలకు ఉపాధి పనుల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు మెడికల్ కిట్‌లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. కేంద్ర ప్రభుత్వం చేసిన మార్పులను రద్దు చేసి పాత పద్ధతిలో పనులు కల్పించాలని, ఎండలు తీవ్రంగా ఉన్నందున తేలికపాటి పనులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యకాస మండల సహాయ కార్యదర్శి పి. శివ, జంగయ్య, గ్రామ కార్యదర్శి జంగయ్య, సైదులు, సామేల్, పద్మ, రజియాబేగం, రంగారెడ్డి, ఐలమ్మ, శ్రీనివాస్‌రెడ్డి, రామచంద్రయ్య, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి విఓఎ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : జడ్పిటిసి

**కడ్తాల్,ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** ఐకెపి, విఓఎ సమస్యల పరిష్కారం కోసం కడ్తాల్ మండల కేంద్రంలో చేపడుతున్న నిరవధిక సమ్మె బుధవారానికి రెండో రోజుకు చేరుకుంది.రెండో రోజు సమ్మెకు గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటి జిల్లా సభ్యులు, కడ్తాల్ జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ ఐకెపి విఓఎ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యేటట్లుగా జిల్లా పరిషత్ జనరల్ బాడీలో ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఎంపిటిసి లచ్చిరాంనాయక్, మండల అధ్యక్షులు పి. జానకిరామ్, కార్యదర్శి వనిత,స్వాతి, శైలజ, కృష్ణవేణి, లావణ్య,శత్రు,ఈదమయ్య,జంగయ్య మండలాల నాయకులు పాల్గొన్నారు.



సమ్మె నిర్వహిస్తున్న విఓఎలు

## విస్తృతంగా ధ్యాన ప్రచారం



ప్రజలకు ధ్యాన ప్రచారంపై అవగాహన కల్పిస్తున్న సోసైటి ధ్యాన ప్రచార కార్యదర్శి

**షాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :**
ధ్యానం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం, ప్రశాంతత లభిస్తుందని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. విస్తృతంగా ధ్యాన ప్రచార కార్యక్రమాన్ని పిరమిడ్ స్పిరిచువల్ సోసైటి ధ్యాన ప్రచార కార్యదర్శి బంగ్లా ఆంజనేయరెడ్డి, ధ్యాన ప్రచారకర్త శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏడు రోజులుగా మండలంలో ప్రజలను ధ్యానం గురించి చైతన్యపరుస్తున్నారు. కొమరబండ, గొల్లూర్‌గూడ, ముద్దెంగూడ, కేశవగూడ, చర్లగూడ గ్రామాల్లో ప్రజలకు ధ్యానం వల్ల పొందే లాభాల గురించి వివరించారు. గుండె జబ్బులు, బిపి, షుగర్ కిడ్నీ సంబంధిత ప్రమాదకర జబ్బులను తగ్గించుకుంటామని భవిష్యత్తులో వ్యాధులు రాకుండా ధ్యానం ద్వారా కాపాడుకుంటామని ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో పిరమిడ్ స్పిరిచువల్ సోసైటి సభ్యులు బాలకృష్ణారెడ్డి, నవీన్, లావణ్యమైత్రినందన, యాదయ్య, గోపాల్‌రెడ్డి, స్వప్న, వెంకటలక్ష్మి, గుండం శైలజ, సుభద్ర, సంగు వెంకటేశ్వర్లు, కృష్ణమద్దిలేటి, రాంచెంద్రయ్య, విజయ్‌కుమార్ ఉన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయానికి వెండిని అందించిన శంకర్‌పల్లి గీతా కార్మిక సంఘం సభ్యులు

**శంకర్‌పల్లి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :**
శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని హైదరాబాద్ రోడ్డు పక్కన నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి దేవాలయానికి శంకర్‌పల్లి గీత కార్మిక సంఘం సభ్యులు బుధవారం ఆరకేజీ వెండిని దేవాలయ కమిటీ సభ్యులకు అందించారు. ఈసందర్భంగా గీతా కార్మిక సంఘం అధ్యక్షులు సట్టగాళ్ల సత్యనారాయణగౌడ్ మాట్లాడుతూ....శంకర్‌పల్లిలో భారీ ఎత్తున శ్రీఅయ్యప్ప స్వామి నూతన దేవాలయం నిర్మించడం సంతోషకరంగా ఉందన్నారు. ఉడత భక్తిగా తమకు తోచిన విధంగా అరకేజీ వెండిని దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశామన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ భానువెంకట్‌రాంరెడ్డి, శంకర్‌పల్లి మాజీ ఉపసర్పంచ్ సాతా ప్రవీణ్‌కుమార్, మున్సిపల్ టీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు జూలకంటి పాండురంగారెడ్డి, గౌడ సంఘం నాయకులు జొన్నాడ జగన్‌గౌడ్, మోహన్‌గౌడ్, దేవాలయ కమిటీ సభ్యులు మిర్యాల శ్రీనివాస్, అడ్వకేట్ విశ్వేశ్వర్, కె.జంగయ్య, నర్సింగ్‌రావు తదితరులు ఉన్నారు.

## అంతప్పగూడలో రోడ్ల వివక్ష



మట్టి రోడ్డు

**శంకర్‌పల్లి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :**
అంతప్పగూడ గ్రామంలో రోడ్లు నిర్మించడంలో గ్రామ సర్పంచ్, అధికారులు వివక్ష చూపుతున్నారని పర్వేద పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ పరమేశ్వర్ గౌడ్ ఆరోపించారు. బుధవారం శంకర్‌పల్లిలో విలేకరులతో మాట్లాడుతూ.... సర్పంచ్, ఉపసర్పంచ్ గ్రామంలో రోడ్లు నలువైపులా వేసి తాము నివసిస్తున్న ప్రాంతాల్లో సీసీ రోడ్లు నిర్మించడం లేదని తెలిపారు. కక్షకట్టి తమ ఇండ్ల వెనకాల మురికి కాలువలు, సీసీ రోడ్లు నిర్మించడం లేదని ఆరోపించారు. గ్రామంలో అన్ని వీధుల్లో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజ్ మునికి కాలువలు నిర్మించారని తమ ఇంటి వెనకాల అని నిర్మించడం లేదని వాపోయారు. గ్రామపంచాయతీ అధికారులు కూడా ఈ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. మురికి కాలువలు తమ పరిసరాల్లో సరిగ్గా లేన్నందున దోమలు, ఈగల బెడద అధికంగా ఉందన్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి తమ ఇంటి పరసరాలు అండర్ డ్రైనేజ్ మురికి కాలువలు, సీసీ రోడ్లు నిర్మించాలని పరమేశ్వర్‌గౌడ్ డిమాండ్ చేశారు.

## శంకర్‌పల్లి మండల బిజెపి ఉపాధ్యక్షుడిగా శశికాంత్‌రెడ్డి



శశికాంత్‌రెడ్డికి నియామక పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

**శంకర్‌పల్లి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :**
శంకర్‌పల్లి మండలం భారతీయ జనతాపార్టీ ఉపాధ్యక్షులుగా మండలంలోని టంగటూర్ గ్రామానికి చెందిన బొల్లారం శశికాంత్‌రెడ్డిని నియమించినట్లు మండల బీజేపీ అధ్యక్షులు బసగాళ్ల రాములుగౌడ్ తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి శశికాంత్‌రెడ్డిని మండల బీజేపీ ఉపాధ్యక్షులుగా నియమించామన్నారు. ఇచ్చిన పదవిని కాపాడుకుంటూ పార్టీ బలోపేతానికై పాటుపడాలన్నారు. ఈసందర్భంగా శశికాంత్‌రెడ్డి మండలబీజేపీ అధ్యక్షులకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో శక్తి కేంద్ర ఇంచార్జీ రాజచంద్ర, టంగుటూర్ గ్రామ బీజేపీ నాయకులు నర్సింహ్మారెడ్డి, అందేలా సాయికుమార్, బద్ధం రాఘవేందర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, సీహెచ్. కృష్ణ, బద్దం బుచ్చిరెడ్డి, ఎస్ఎం ఐటీసెల్ లీడల్ బద్ధం శశికాంత్‌రెడ్డి, పొద్దటూర్ నాయకులు సుధాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## గోలి శ్రీనివాస్‌రెడ్డికే టికెట్ కేటాయించాలి

**ఆమనగల్లు, ఏప్రిల్19, ప్రభాతవార్త:**
తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా వ్యవహరించిన ఉద్యమకారుడు, కల్వకుర్తి నియోజకవర్గంలో నాటి నుండి నేటి వరకు బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేస్తున్న సీనియర్ నాయకుడు గోలి శ్రీనివాస్‌రెడ్డి సేవలను పార్టీ అధిష్టానం గుర్తించాలని బిఆర్ఎస్ జిల్లా రైతు సంఘం నాయకులు రూపం వెంకట్‌రెడ్డి కోరారు. పదవులను ఆశించకుండా దాదాపు దశబ్ధకాలంగా గోలి శ్రీనివాస్‌రెడ్డి పార్టీకి అంకితభావంతో పనిచేస్తున్నారని, నాయకులు, కార్యకర్తలకు వెన్నుదన్నుగా ఉంటూ పార్టీ కోసం సొంత డబ్బును వెచ్చిస్తూ నిస్వార్థంగా పనిచేస్తున్న ఆయన నియోజకవర్గంలో అజాత శత్రువుగా పేరుగాంచారని అన్నారు. కల్వకర్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో స్పష్టమైన క్యాడర్ కల్గి ఉన్న నేత గోలి శ్రీనివాస్‌రెడ్డి అని, వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ తరపున గోలి శ్రీనివాస్‌రెడ్డికి టికెట్ కేటాయిచాలని రూపం కోరారు. లక్ష్మారెడ్డి, రాంరెడ్డి, జైపాల్‌రెడ్డి, పర్వతాలు, వెంకటయ్య, జైపాల్, చల్మారెడ్డిలతో కలిసి బుధవారం రూపం వెంకట్‌రెడ్డి ఆమనగల్లులో విలేకరులతో మాట్లాడారు. ఈసంధర్భంగా రూపం వెంకట్‌రెడ్డి గోలి శ్రీనివాస్‌రెడ్డికి కల్వకుర్తి నియోజకవర్గ టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు.



విలేకరులతో మాట్లాడుతున్న రూపం వెంకట్‌రెడ్డి

## కబ్జాలో ఉన్న ప్రభుత్వ స్థలాలలో క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోవాలి

### - తహసీల్దార్ భువనేశ్వర్

**ధారుర్ ఏప్రిల్19,ప్రభాతవార్త :** కబ్జాలో ఉన్న ప్రభుత్వ స్థలాలను క్రమబద్ధీకరణ చేసుకునే అర్హులు అయిన లబ్ధిదారులు ఈనెల 30 వరకు మీసేవ ద్వారా దరఖాసునత చేసుకోవాలని తహసీల్దార్ భువనేశ్వర్ ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరోసారి జీఓ నెంబర్ 58,59 ప్రకారంగా ప్రభుత్వ భూములలో కబ్జాలో ఉన్న వారందరికి చివరిసారిగా అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. 125 చదరపు గజముల లోపు ఆక్రమణంలో ఉన్నవారికి ఈనెల 30వరకు మీ సేవ ద్వారా దరఖాస్తూ చేసుకుంటే ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగా క్రమబద్ధీకరణ చేయడం జరుగుతుందన్నారు. జీవో నెంబర్ 59 ప్రకారంగా 125 చదరపు గజాల కంటే ఎక్కువ స్థలం ఆక్రమించుకున్న వారు కూడా దరఖాస్తూ చేసుకుంటే తగిన రుసుం చెల్లించిన వారికి కూడా క్రమబద్ధీకరణ చేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ భువనేశ్వర్ అన్నారు.

## కంటి వెలుగును వినియోగించుకోవాలి

### - సర్పంచ్ కిరణ్ కుమార్ రెడ్డి

**ధారుర్ ఏప్రిల్19,ప్రభాతవార్త :** ధారుర్ మండలంలోని నాగారం గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ కిరణ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపటిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి సూరిబాబు,డాక్టర్ స్వాతి,ఆశావర్కర్లు నసిమా, అమ్మాయి,కారోబార్ ఆనంద్,రాజుగౌడ్,జె.కృష్ణారెడ్డి,పాల్గొన్నారు.

### ఎంపిటిసి శంకర్ జ్ఞాపకార్థం బలగం సినిమా ప్రదర్శన



**చౌడాపూర్ ఏప్రిల్19,ప్రభాతవార్త :**

చౌడాపూర్ గ్రామానికి చెందిన ఎంపిటిసిగా ఎనలేని సేవలందించిన శంకర్ కొన్ని రోజుల క్రితం మరణించారు. ఆయన జ్ఞాపకార్థంగా ఇటీవల కుటుంబ కథ చిత్రంగా విశేష స్పందన లభిస్తున్న పల్లెటూరి బంధాలు ,బాంధవ్యాల కథ బలగం సినిమాను చౌడాపూర్ మండల కేంద్రంలో ప్రదర్శించారు. దాదాపు వెయ్యి మందికిపైగా సినిమాను వీక్షించారు. చౌడాపూర్ సర్పంచ్ రంగారెడ్డి,డిపూనయటీ సర్పంచ్ శివకుమార్,పిఎసిఎస్ చైర్మన్ నాగరాజు,జడ్పిటిసి రాందాస్,శరభలింగం, అశోక్,నర్సింలు,గ్రామ నాయకులు,యువకులు,మహిళలు పెద్ద సంఖ్యలో సినిమాను వీక్షించారు.

## ఇంటింటికి తెలుగుదేశం ..సభ్యత్వ నమోదు



**చౌడాపూర్ ఏప్రిల్ 19,ప్రభాతవార్త :** మండల కేంద్రంలో బుధవారం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా టిడిపి మండల అధ్యక్షుడు మాసయ్య ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాసయ్య మాట్లాడుతూ...ఉమ్మడి రాష్ట్రంలో టిడిపి హయాంలోనే అభివృద్ధి జరిగిందని పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం చేస్తామని తెలిపారు.

## దుర్గానగర్ బహిరంగ సభను విజయవంతం చేయండి

### -కోడిగంటి చంద్రారెడ్డి

**శంషాబాద్ ఏప్రిల్19,ప్రభాతవార్త :** ఈనెల 25వ తేదిన దుర్గానగర్‌లో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం బహిరంగ సభను విజయంతం చేయాలని శంషాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడిగంటి చంద్రారెడ్డి సూచించారు. బహిరంగ సభ జన సమీకరణ కోసం బుధవారం ఎంపిపి జయమ్మ శ్రీనివాస్ ,జడ్పిటిసి నీరటి తన్విరాజు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు ,ఎంపిటిసిలు,సింగిల్ విండో చైర్మన్‌లతో సమావేశాన్ని నిర్వహించారు. బహిరంగ సభను పెద్ద ఎత్తున నిర్వహించాలని పార్టీ నిర్ణయించినందున ప్రతి గ్రామం నుండి జన సమీకరణ చేయాలని శంషాబాద్ మండలం నుండి 2500 మంది కార్యకర్తలను తరలించాల్సి ఉంటుందని సూచించారు. ప్రతి సర్పంచ్ ఎంపిటిసి ఇతర ముఖ్య నాయకులు తమ వంతు బాధ్యతగా సభను విజయవంతం చేయాలని చంద్రారెడ్డి సూచించారు. ఈ సమావేశంలో సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు దండు ఇస్తారి,సర్పంచ్‌లు సతీష్ యాదవ్, దేవరకొండ రమేష్ యాదవ్,మాధవి యాదగిరి రెడ్డి,ఎంపిటిసిలు యాదయ్య గౌడ్,గుడాల కృష్ణగౌడ్,చైర్మన్ దవణాకర్ గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి ముంచెర్ల మోహన్ రావు,యూత్ విభాగం అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల్లో జాగ్రత్తలపై అవగాహన

**కొడంగల్,ఏప్రిల్ 19ప్రభాతవార్త**

అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం మునిసిపల్ పరిధిలోని లాహోటీ సూపర్‌మార్కెట్ సమీపంలో అగ్ని ప్రమాదాల నివారణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక సిబ్బంది మాట్లాడుతు షాపింగ్ మాల్స్‌లో జరిగే అగ్ని ప్రమాదాలు వాటిని కట్టడి చేసే విధానంపై పలు దుకాణాల యజమానులకు అవగాహన కల్పించారు. వేసవిలో ఎండ వేడిమికి త్వరగా అగ్నిఆహుతిగా మారుతుందని అందుకోసం తగు జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారి పవన్,సిబ్బంది మోతీలాల్,గోవిందు పాల్గొన్నారు.

## శ్రీమహదేవుని ఆలయంలో ప్రత్యేక పూజలు

**కొడంగల్,ఏప్రిల్ 19ప్రభాతవార్త**

కొడంగల్ పట్టణంలోని శ్రీమహదేవుని ఆలయంలో బుధవారం మాస శివరాత్రిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆలయ మండపంలో ఆలయ భజన మండలి సభ్యుల అధ్వర్యంలో లింగాష్టక పారాయణం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివలింగానికి పంచామృతాభిషేకం,చెరుకు రసం,వివిధ రకాల పండ్ల రసాలు,పంచధారతో అభిషేకం నిర్వహించారు. దేవం,దీపం నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం మంగళహరతులు అందిస్తు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరిస్తు చల్లంగా ఉండేలా దీవించాలని వేడుకున్నారు.



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు

# గ్రామాల్లో సమస్యల పరిష్కారాకే మీతో నేను

-లీకేజీలను వెంటనే బాగు చేయాలి
-ధారుర్ మండల కేంద్ర అభివృద్ధికి రూ.30లక్షల మంజూరు
-ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

**ధారుర్ ఏప్రిల్19,ప్రభాతవార్త :**

గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం మీతో నేను కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. మీతో నేను కార్యక్రమంలో భాగంగా ధారుర్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే బుధవారం పర్యటించారు. గ్రామస్తులతో మాట్లాడి ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్ధిదారుకు అందుతున్నాయా? లేదా? అని గ్రామంలో ఉన్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు పలు కరెంట్,మురుగులు కాలువల నిర్వహణ,రెవెన్యూ ,సిసి రోడ్డుల సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ...నిరూపయోగంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫారం ,స్తంబాలను అందుబాటులోకి తీసుకొని గ్రామంలో కరెంట్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పలుచోట్ల ఇళ్ల మధ్యలో పెంటకుప్పలు,పిచ్చిమొక్కలు మరియు పాడు బడ్డ ఇళ్ల ఉండటంతో పల్లె ప్రగతిలో ఏం చేశారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ ఇచ్చి,సరిపడా నీటిని అందించాలని ఎక్కడ కూడా మిషన్ భగీరథ వైపు లీకేజీలు నల్లా కనెక్షన్ ఇచ్చి,సరిపడా నీటిని అందించాలని,ఎక్కడ కూడా మిషన్ భగీరథ వైపు లీకేజీలు లేకుండా వెంటనే పైపు లీకేజీలను సరిచేసూనత మంచి నీటిని సరఫరా చేయాలన్నారు. సురక్షితమైన మిషన్ భగీరథ మంచినీటిని ప్రజలందరూ తాగాలని,అందుకు అధికారులు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి ప్రజలందరికీ అవగాహన కల్పించాలన్నారు. రెవెన్యూ సమస్యలపై ధరణి పోర్టల్‌లో అందుబాటులో ఉన్న ఆప్షన్‌లపై ప్రజలకు అవగాహన కల్పించాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ధారుర్ మండల కేంద్రానికి 30లక్షలు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రమౌళి,ధారుర్ మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు రాజు నాయక్,మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అంజయ్య,పార్టీ మాజీ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి రాజగుపనత,సర్పంచ్‌లు,గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు కమిటీని ఏర్పాటు చేసుకోవాలి : కలెక్టర్ నారాయణ రెడ్డి



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

వికారాబాద్ జిల్లాలో డా.బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహ ప్రతిష్టాపనకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసుకొని అవసరమైన నిధులను సేకరించాలని ఉత్సవాల కమిటీ సభ్యులకు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సూచించారు. మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి విజయవంతం చేసినందుకు పూర్తి సహకారం అందించిన జిల్లా కలెక్టర్‌ను బుధవారం తన చాంబర్లో కమిటీ సభ్యులు కలుసుకొని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....డా బాబు జగ్జీవన్ రామ్,మహాత్మ జ్యోతిబాపూలే ,డా.బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను కమిటీ సభ్యుల సహకారంతో విజయవంతంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహ స్థాపనకు కమిటీ సభ్యులందరూ కృషి చేయాలని సూచించారు. ఇందుకు గాను ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసుకొని స్థానిక ప్రజాప్రతినిధులు ,టిజివో,టిఎన్‌జీవో ,రెవెన్యూ అసోసియేషన్‌ల వదనద నుండి నిధులను సమీకరించుకోవాలన్నారు. బాబు జగ్జీవన్ రామ్ భవన నిర్మాణానికి ఇప్పటికే 25 గుంటల స్థలాన్ని కేటాయించడం జరిగిందని,నిర్మాణ పనులు చేపట్టేందుకు టెండర్ ప్రక్రియ చేపడుతున్నట్లు తెలియజేశారు. ఆకర్షణీయమైన మంచి భవనాన్ని నిర్మించడం జరుగుతుందని కలెక్టర్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఉత్సవాల కమిటీ సభ్యులందరికీ జిల్లా కలెక్టర్ మెమొంటోల్లు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి మల్లేశం,గిరిజన సంక్షేమ అభివృద్ధి అధికారి కోటాజీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సొంత పార్టీలో చిచ్చు రేపుతున్న ప్రత్యేక నిధులు

-ఎమ్మెల్యే సూచనలు భేఖాతారు
-సమావేశానికి ఎంపిటిసిలు గైర్హాజరు
-రెండోసారి వాయిదాపడ్డ సర్వసభ్య సమావేశం
-ఎంపిపిపై అవిశ్వాసానికి ప్రణాళికలు
-తెరవెనుక చక్రం తిప్పుతున్న ఓ నేత?

**యాలాల ఏప్రిల్ 19,ప్రభాతవార్త :**

యాలాల మండలానికి విడుదలైన ఎస్‌డిఎఫ్ నిధులు సొంత పార్టీలో చిచ్చు రేపుతున్నాయి. అభివృద్దే ధ్యేయంగా ఎమ్మెల్యే కృషితో విడుదలైన ఈ నిధుల పంపకాలు నేతల మధ్య దూరం పెంచుతున్నాయి. ముఖ్యంగా ఎంపిపి,ఎంపిటిసిల మధ్య అంతర్గత పోరుకు దారి తీసింది. ప్రత్యేకనిధులు కేటాయించడంలో ఎంపిపి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఎంపిటిసిలు ఆరోపిస్తుండగా,గ్రామాల్లో సర్పంచుతో పాటు పార్టీ శ్రేణులను కలుపుకొని పనులుచేయాలనే ఎంపిపి సూచనలు వివాదానికి దారి తీసినట్లు తెలిసింది. అంతేకాకుండా ఎంపిపి బాలేశ్వర్‌గుప్తా సభ్యులను పట్టించుకోవడం లేదని,వారి అభిప్రాయాలను లెక్క చేయడం లేదని ఎంపిటిసిలు ఆరోపిస్తున్నారు. పక్క మండలాల్లో ఎంపిపిలు ఎంపిటిసిలను విహార యాత్రలకు తీసుకెళుతుండగా,ఇక్కడ మాత్రం ఎంపిపి యాత్ర ఊసే ఎత్తకపోవడం ఎంపిటిసిల తిరుగుబాటుకు కారణమని తెలుస్తోంది. దీంతో ఈ నెల 17 జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశం కోరం లేకవాయిదాపడింది. తాజాగా బుదవారం జరగాల్సిన సమావేశానికి నలుగురు రాస్నం,పగిడియాల్,జుంటుపల్లి,యాలాల ఎంపిటిసిలు మాత్రమే హాజరయ్యారు. మండల వైస్ ఎంపిపి రమేష్ సమావేశ వేదికపై కూర్చొని వెళ్లిపోడం జరిగింది. దీంతో కోరం లేక సమావేశం రెండోసారి వాయిదావేశారు. మళ్లీ సమావేశం ఎప్పుడు జరుగుతుందో అధికారులు ప్రకటించలేదు. అయితే మండల సర్వసభ్య సమావేశానికి వెళ్లాల్సిందిగా వైస్ ఎంపిపి రమేష్,అగ్గనూర్ ఎంఎటిసి సభ్యులైన గరివప్పలకుఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి సూచించినా,సదరు ఎంపిటిసిలు ఎమ్మెల్యే సూచనలు పెడచెవిన పెట్టి సమావేశానికి దుమ్మా కొట్టడం చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యే సూచనలనే లెక్క చేయని సభ్యులు ఎంపిపి సూచనలు ఏ మేరకు పాటిస్తారో ఇట్టే అర్థం అవుతోంది. ఎంపిపి,ఎంపిటిసిల మధ్య కొనసాగుతున్న కోల్డ్‌వార్ పార్టీలో ఎమ్మెల్యే వర్గానికి మంచి పరిణామం కాదని పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నారు. ఈ వివాదం రాజుకోవడానికి పార్టీలో మండలానికి చెందినముఖ్య నాయకుల ప్రమేయం కూడా ఉందనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎట్టి పరిస్థితుల్లో సర్వసభ్య సమావేశానికి హాజరు కావొద్దని ఎంపిటిసిలను పక్కదోవపటిస్తున్నట్లు పార్టీలో చర్చ జరుగుతోంది. సమావేశానికి హాజరవడానికి వచ్చిన సభ్యులను అక్కడ సంతకాలు పెట్టకుండా సమావేశం నుంచి రావాలని ఒత్తిడితేవడం పార్టీలో కొసమెరుపు. ఈ వ్యవహారంలో జోక్యం చేసుకొని సమస్యను సద్దుమణిగేలా చేసే నాయకులు కనిపించడంలేదు. మరింత ఆజ్యం పోసి సమస్యఎక్కువయ్యాలా చూస్తున్నారని పరిస్థిని చూస్తే అర్థం అవుతోంది. ఇది కేవలం పైశాచిక ఆనందానికే తప్ప పార్టీకి గాని,వ్యక్తిగతంగా గాని ఎవ్వరికీ పనికిరాదనికొంతమంది పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు. కోరం లేక సమావేశం రెండుసార్లు వాయిదాపడడంపై ఓ వైపు సర్పంచులు,మరోవైపు అధికార యంత్రాంగంనవ్వుకుంటున్నారు. ప్రజా సమస్యల వేదికైన మండల సర్వసభ్య సమావేశం ఎంపిటిసి,ఎంపిపిల తీరుతో అబాసుపాలవుతోందని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ వ్యవహారం ఇలాగే కొనసాగితే సాధారణ ఎన్నికల్లో నష్టపోయేది పార్టీ అభ్యర్థేని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల ఎమ్మెల్యే ఎన్నికలపై ప్రభావంపడుతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు పార్టీలోని ఓ సీనియర్ నాయకుడు తమ వర్గానికి చెందిన ఎంపిటిసిలను సర్వసభ్య సమావేశానికి హాజరుకాకుండా దూరం తీసుకెళ్లాడు. మూడు మాసాలకోసారి జరిగే సమావేశాలకు దుమ్మా కొడుతూ ఎమ్మెల్యే వర్గం ఎంపిపి, ఎంపిటిసిల అంతర్గత పోరును దగ్గర నుంచి గమనిస్తున్నట్లు తెలిసింది. ఎమ్మెల్యే వర్గ ఎంపిటిసిలకు ఏదో ఎర చూపి రానున్న మూడు నెలల్లో ఎంపిపిపై అవిశ్వాస తీర్మాణం పెట్టేందుకు హ్యూహ రచన చేస్తున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అందుకు కొంతమంది ఎమ్మెల్యే వర్గానికి చెందిన నాయకులు సంపూర్ణ సహకారం అందిస్తున్నట్లు ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఇక ఎమ్మెల్యే వర్గానికి చెందిన కొంతమంది నాయకులు ఉదయం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాత్రిల్లు మరో వర్గానికి చెందిననేతలతో కలిసి వర్గులుగా పనిచేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారాని కళ్లెం వేయకపోతే రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భారీ మూల్యం చెల్లించక తప్పదు. రెండు వర్గాల మధ్య సామాన్య కార్యకర్తలు గందరగోళానికి గురవుతున్నారు. పార్టీ పెద్దలు జోక్యం చేసుకొని ఈ వ్యవహారానికి ఫుల్‌స్టాప్ పెట్టాలని మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,పార్టీ అభిమానులు కోరుతున్నారు.

## ప్రజానాయకుడు ప్రకాష్ అన్న వెంటే మేముంటాం

### -గొల్లపల్లి కౌన్సిలర్ చెన్నం అశోక్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్ ఏప్రిల్19,ప్రభాతవార్త :**

24గంటల పాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజానాయకుడిగా పేరు తెచ్చుకున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వెంటే మేము ఉంటామని చిన్న గొల్లపల్లి కౌన్సిలర్ చెన్నం అశోక్ స్పష్టం చేశారు. 50లక్షల రూపాయల వ్యయంతో గొల్లపల్లిలో నిర్మించే సిసి రోడ్డు పనులకు ప్రకాష్ గౌడ్ ,మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మామహేందర్ రెడ్డి ,వైస్ చైర్మన్ గోపాల్ యాదవ్,మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేష్ గౌడ్,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడిగంటి చంద్రారెడ్డి ,మాజీ సర్పంచ్ గణేష్ గుప్తాలతో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రకాష్ గౌడ్ గొల్లపల్లిని అంచలంచెలుగా అభివృద్ధి చేస్తున్నామని మరో కోటి రూపాయలు సిసి రోడ్డు నిర్మాణానికి మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. స్థానిక ప్రజల చిరకాల కోరిక తనకు తెలుసని అతి త్వరలోనే దానిని పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అశోక్ మాట్లాడుతూ...ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ అందరికి అందుబాటులో ఉండే ప్రకాష్ అన్ని వెంబడే మేము ఉంటామని గ్రామస్తులు ఎంతో కాలంగా కోరుతున్న కోరిక తీర్చాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే ఎన్నికల్లో గ్రామమంతా ఏకతాటిపైకి వచ్చి ప్రకాష్ గౌడ్‌ను గెలుపించుకోవాలని సూచించారు. కోడిగంటి చంద్రారెడ్డి మాట్లాడుతూ...అందరికి అందుబాటులో ఉండే పిలిస్తే పలికే నాయకుడు ప్రకాష్ అన్న అని ఆయనకు అందరూ అండగా నిలవాలని కోరారు. గొల్లపల్లిలో మళ్లీ అభివృద్ధి కార్యక్రమాలు రాబోతున్నాయని దానితో ఈ ప్రాంత రూపురేఖలు మారిపోతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రశాంత్ రెడ్డి,కొండ గణేష్,చిక్కిరి శేఖర్ నవీన్,రాము,రవి,చెన్నం సతీష్ ,నరేందర్ రెడ్డి,శ్రీనివాస్ ,ప్రవీణ్ ,తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం విశేషం..

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**దోమ.ఏప్రిల్ 19 ప్రభాతవార్త.**

మండల పరిదిలోని మోత్కూర్ గ్రామ పంచాయతీ పరిదిలోని చెంచుకాలనీకిచెందిన కుక్కల నర్సమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న కెఎస్ఆర్ ట్రస్టు చైర్మెన్ శరత్‌కుమార్‌రెడ్డి అందుబాటులో లేనందున ట్రస్టు వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ బుదవారం నాడు మృతురాలి ఇంటి దగ్గరకు వెళ్ళి కుటుంబ సభ్యులను పరమార్శించారు. ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు చేసేందుకు తక్షణసహాయంగా అంత్యక్రియల కోసం 10 వేలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. పర్గి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో,గ్రామాల్లో పేద ప్రజలను ఆదుకునేందుకు అదికంగా ఆర్థిక సహాయం అందజేయడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమములో గుర్రప్ప,చెంచు వెంకటయ్య,శివన్న,శివాజీ,హన్మంతు,శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## కష్టానికి తగ్గ ప్రతిఫలం రాజావరప్రసాద్‌కు వరించింది

### - ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



రాజావరప్రసాద్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్.

**షాద్‌నగర్, ఏప్రిల్ 19, (ప్రభాతవార్త) :**

మలి దశ ఉద్యమం నాటి నుంచి పార్టీలో ఎనలేని సేవలు అందించిన రాజా వరప్రసాద్‌కు కష్టానికి తగ్గ ప్రతిఫలం లభించిందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ సొసైటీ సహకార చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన రాజవరప్రసాద్ బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజావరప్రసాద్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను శాలువతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీసుకున్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే, ఎంపీపీ, ఆర్డీఓ తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు చైర్మన్ రాజావరప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాట్లాడుతూ... ఉద్యమ కారునిగా పార్టీకి ఎనలేని సేవలు అందిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేసిన రాజా వరప్రసాద్ చైర్మన్‌గా ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందని, ఇలాంటి పదవులు మరిన్ని పొందాలని ఆయన ఆశీర్వదించారు. అనంతరం చైర్మన్ రాజావరప్రసాద్ మాట్లాడుతూ... ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆశీస్సులు తనకు ఎల్లప్పుడూ ప్రత్యేకమైనవని, ఆయన అడుగు జాడల్లో నడుస్తానని అన్నారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ నటరాజన్, మున్సిపల్ కమీషనర్ వెంకన్న, మన్నె నారాయణ, రవీందర్‌రెడ్డి, లక్ష్మణ్ నాయక్, శ్రీశైలం, రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజవికాసంలో నాట్కోట్రస్ట్ సేవలు మరువలేనివి

### -నాట్కో ట్రస్ట్ డైరెక్టర్‌ను సన్మానించిన హోం మంత్రి



నాట్కో డైరెక్టర్‌ను సన్మానిస్తున్న హోం మంత్రి

**నందిగామ ఏప్రిల్19,ప్రభాతవార్త :**

సమాజ వికాసంలో నాట్కో ట్రస్ట్ సేవలు ప్రశంసించదగినవని రాష్ట్ర హోం మంత్రి మహిమూద్ ఆలీ,ఎంపి మన్నె శ్రీనివాస్ రెడినడ,ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌లు కొనియాడారు. నందిగామ మండల కేంద్రంలో పాత జాతీయ రహదారిపై నాట్కో ట్రస్ట్ సహకారం సుమారు కోటీ రూపాయల వ్యయంతో అత్యాధునిక సౌకర్యాలతో పోలీస్ స్టేషన్ నిర్మించారు. పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవం సందర్భంగా హోం మంత్రి నాట్కో సేవలను గుర్తు చేసూనత ఆ సంస్థ డెరెక్టర్ రాజీవ్ ననపనేనిని మెమొంటోతో అందజేసి శాలువాలతో సన్మానించారు. మంచి తనానికి,సేవ తత్పరతకు మారుపేరు నాట్కో ట్రస్ట్ అని అభివర్ణించారు.

## తట్టెపల్లిని మండల కేంద్రంగా ప్రకటించేవరకు ఉద్యమం

### -మాజీ సర్పంచ్ గేమ్యానాయక్

**పెద్దేముల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** అన్ని అర్హతలున్న తట్టెపల్లిని మండల కేంద్రంగా ప్రకటించేవరకు తమ ఉద్యమం ఆగదని మండల సాధన సమితి సభ్యులు, మాజీ సర్పంచ్ గేమ్యానాయక్, మాజీ డైరెక్టర్ ప్రభుకుమార్ అన్నారు. పెద్దేముల్ మండలం తట్టెపల్లి చౌరాస్తలో చేస్తున్న రిలే నిరహార దీక్ష బుదవారంతో 12వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్కొ యంపిటిసి స్థానానికి 1500 ఓట్లు గల 6 నుంచి 7 యంపిటిసిలు ఉన్న వాటిని మండల కేంద్రంగా చేసారని, తట్టెపల్లి ప్రాంతంలో ఒక్క యంపిటిసికి 4 వేల నుంచి 4500 ఓట్లు గల మూడు స్థానాలు ఉన్నా తట్టెపల్లిని ఎందుకు మండల కేంద్రంగా చేయడంలేదని ఆందోళన వ్యక్తంచేశారు. గత పన్నెండు రోజులుగా శాంతియుతంగా దీక్ష చేపడుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. తట్టెపల్లిని వెంటనే మండల కేంద్రంగా ప్రకటించాలని లేనిచో ఉద్యమం మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల సాధన సమితి సభ్యులు మైబుసాబ్, ఎన్.విజయ్‌కుమార్, హబీబ్, కె.భాస్కర్,ఏ.దేవప్ప,ఈ.బిచ్చప్ప, గఫార్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ భక్తి భావన అలవర్చుకోవాలి

### -బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్



భజన మండలి సభ్యులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న కోహీర్ శ్రీనివాస్

**పెద్దేముల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు భక్తి భావన అలవర్చుకోవాలని మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్ అన్నారు. శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి సన్నిధిలో భజన చేయడానికి వెళుతున్న పెద్దేముల్ మండలం బండమీదిపల్లి గ్రామానికి చెందిన శ్రీహనుమాన్ భజన మండలి సభ్యుల రవాణ ఖర్చులకు బుదవారం కోహీర్ శ్రీనివాస్ ఆర్థిక సహాయం అందజేసారు. ఈ సందర్బంగా కోహీర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తాను సంపాదించిన దానిలో కొంతనైన ఇతరులకు సహాయం చేస్తే అందులో కలిగే తృప్తి మరేందులోలేదని అన్నారు. ప్రస్తుత తరుణంలో కళలను, కళాకారులను ప్రోత్సహించవలసిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. శ్రీ హనుమాన్ భజన మండలి అధ్యక్ష, ఉపాధ్యాక్షులు, నర్సిములు, రాములు, శంకరయ్య మాట్లాడుతూ భజనమండలి భక్తుల రవాణ ఖర్చులకు కోహీర్ శ్రీనివాస్ ఆర్థిక సహాయం అందజేయడం అభినందనీయమని అన్నారు. కోహీర్ శ్రీనివాస్‌ను ఆదర్శంగా తీసుకొని సమాజసేవ కోసం దాతలు ముందుకు రావాలని అన్నారు.

## రంజాన్ కానుకల పంపిణీ



కార్యక్రమంలో కానుకలు పంపిణి చేస్తున్న దృశ్యం

**మర్పల్లి ఏప్రిల్ 19 ప్రభాతవార్త :**

మర్పల్లి మండల కేంద్రంలో బుధవారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకోని ఎం.పీ.డీ.ఓ కార్యాలయంలో ఎం.పీ.పీ బట్టు లలిత రమేష్, వైస్ ఎంపిపి మోహన్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వం తరపున ముస్లిం సోదరిమనులకు రంజాన్ కానుకలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి ఎంఆర్ఓ,కో అప్షన్ సోహెల్ షరీఫ్,మర్పల్లి మైనారిటి సెల్ అధ్యక్షులు షఫి టౌన్ అధ్యక్షులు గఫ్ఫార్ నాయకులు వసంత్ తదితరులు పాల్గొన్నారు.

## తట్టెపల్లిలో పశువుల పాక, సామాగ్రి దగ్ధం

### -ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడి వినతి

**పెద్దేముల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:**

పశువుల పాక, సామాగ్రి దగ్ధం కావడంతో సుమారు రూ.65 వేల నష్టం వాటిల్లిందని బాధితుడు పేర్కొన్నారు. పెద్దేముల్ మండలం తట్టెపల్లి గ్రామానికి చెందిన తీగల అంబప్ప ఎప్పటి మాదిరిగానే పొలము పనుల కోసం గ్రామ శివారులోని వ్యవసాయ పోలం వద్దకు బుధవారం ఉదయం సుమారు 5 గంటల ప్రాంతంలో వెళ్ళగా పశువుల పాక, పాకలో ఉన్న సామాగ్రి, మోటారు, పశువుల దాణ, బోలెరో వాహనానికి సంబందించిన సామాను మొత్తం కాలి బూడిదయ్యాయి. తన పొలం పక్కన ఉన్న తీగల శేఖర్‌కు సంబందించిన పశువుల దాణ కూడా పూర్తిగా కాలి పోయి బూడిదయ్యాయి. మొత్తము రూ. 65 వేల నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం తమకు ఆదుకోవాలని బాధితులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు పెద్దేముల్ పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేసినట్లు భాధితుడు అంబప్ప పేర్కొన్నారు.

## నేను బషీరాబాద్ బిడ్డను : ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

**బషీరాబాద్,ఏప్రిల్ 19,ప్రభాతవార్త:** నేను బషీరాబాద్ బిడ్డను ఇదే గడ్డమీద పుట్టిన బిడ్డను అని తాండూర్ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు బషీరాబాద్ మండల పరిధిలోని ఇస్మాయిల్ పూర్,నీళ్ళపల్లి,జలాల్ పూర్,మర్పల్లి,పర్వత్ పల్లి,హంక్యానాయక్ తాండ,బాబునాయక్ తాండ,భోజ్యానాయక్ తాండ, నావల్గా,కంసాన్ పల్లి (ఎం) ఆయా గ్రామాలల్లో పర్యటించారు. పల్లె పల్లెకు పైలెట్ కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అయా గ్రామాలల్లో ఏర్పాటు చేసిన సభ వేదికపై ఆయన మాట్లాడుతూ నేను బషీరాబాద్ బిడ్డను అని గుర్తు చేశారు. మండల పరిధిలోని ప్రతి గ్రామానికి 50లక్షల నిధులతో పాటు ప్రత్యేక నిధులు తీసుకోవచ్చే సత్తా ఉందని తెలిపారు. గత పాలకుతో పోల్చుకుంటే తాను బషీరాబాద్ మండలానికి అధిక నిధులు తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. మూడు నెలల్లో మీ మీ గ్రామాలలో అన్ని అభివృద్ధి పనులు పూర్తి అయ్యాక ప్రారంభోత్సవానికి కూడా వస్తానని ప్రజలకు తెలిపారు. జలాల్ పూర్,మర్పల్లి గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలను ఆవిష్కరించారు.



ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాము నాయక్,సీనియర్ నాయకులు శ్రీశైల్ రెడ్డి,రాజు రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ వెంకట్రామి రెడ్డి,ఇస్మాయిల్ పూర్ సర్పంచ్ హన్మిబాయి,నీళ్ళపల్లి సర్పంచ్ సువర్ణ,జలాల్ పూర్ సర్పంచ్ వసంతమ్మ, మర్పల్లి సర్పంచ్ నిలమ్మ,హంక్యానాయక్ సర్పంచ్ దేవ్‌సింగ్, ఏకాంబరి రామలింగేశ్వర ఆలయకమిటి చైర్మన్ గోపాల్ రెడ్డి,నాయకులు ముకుందు,సూర్యనాయక్, వెంకటప్ప,బసంత్ పాండురంగారెడ్డి,గోపాల్ రెడ్డి ,పాషా ఆయా శాఖల అధికారులు నాయకులు యువకులు పాల్గొన్నారు.